
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 317 | ది. 16-2-2025 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-




తలసేమియా బాధితులకు సహాయం అందించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'యుఫోరియా' పేరుతో ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ విజయవాడలో మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ నిఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి సాదరంగా పలుకుతున్న చిత్రం –అమరావతి,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :

### గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం..

## గిరిజన చట్టాలను కాపాడతాం

- గిరిజన చట్టాలను కాపాడతాం
- రాజకీయ అవకాశాలు కల్పించి ఆర్థికంగా పైకి తెచ్చింది టీడీపీనే
- సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న తాండాలను పంచాయతీలుగా చేసి అధికారాలు ఇచ్చాం
- సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం
- ఆయన అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో నిలిచిపోతాయి
- సీఎం చంద్రబాబు నాయుడు
- సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన సీఎం



**ఉండవల్లి, ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**సంత్ సేవాలాల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తాం..** నేడు పవిత్రమైన రోజు. శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 288వ జయంతిని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. 288 ఏళ్ల క్రితం పుట్టిన భారతీయ సామాజిక మత సంస్కర్త, బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ తన బోధనలతో ఈ ప్రపంచానికి దశ దిశా నిర్దేశించారు. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తుచేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై పుట్టారు. 1739, ఫిబ్రవరి 15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జీ నాయక్ తాండాలో భీమా నాయక్ , ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ. 50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానిని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్. 300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. సాక్షాత్తు అమ్మవారిని పూజించాలని ఫలితం ఆశించవద్దని బంజారాలకు చెప్పారు. హింస మహా పాపమని అహింసా మార్గానికి కట్టుబడి ఉండాలని సేవాలాల్ సిద్ధాంతాలు చెబుతున్నాయి. మహాత్ముని కంటే ముందే సేవాలాల్ అహింసా మార్గాన్ని బోధించారు. వాటిని గాంధీజీ సహా ఎందరో మహానుభావులు ఆచరించి దేశానికి విముక్తి కలిగించారు. బ్రిటీష్ వారు, అన్యమత పాలకులు బంజారాలను మతమార్పిడిపై ఒత్తిడి తెచ్చినా సేవాలాల్ తలవంచలేదు. ప్రజల కోసం అనేక ఉద్యోమాలు చేశారు. వీటిలో పేరీ ఫర్ ఒకటి. మత మార్పిడులు అరికట్టడం, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం సేవాలాల్ సిద్ధాంతాలు. సేవాలాల్ ఒక్క ఏపీకే కాకుండా దేశమంతా తిరిగి విద్య, వైద్యంపై ప్రజలను చైతన్య పరిచారు. పేదలకు సేవ చేయడం, సామాన్యుడిగా జీవించడం నేర్పించారు.

**గిరిజన చట్టాలను కాపాడతాం..** సేవాలాల్ వంటి మహనీయుల స్ఫూర్తితో అందరి మనోభావాలు కాపాడుతూనే సమాజహితం కోసం పనిచేస్తున్నాము. ఎన్టీఆర్ పేదలకు ముఖ్యంగా గిరిజనులకు సేవ చేసి చూపించారు. ఆయన స్ఫూర్తితో కొండప్రాంతాల్లో ఉండే గిరిజనులతో పాటు, మైదానంలో ఉండే యానాదులు, బంజారాలు, చెంచులకు సంక్షేమం అందిస్తున్నాము. గిరిజన చట్టాలను కాపాడతాం. గిరిజన, మైదాన ప్రాంతాల్లో జీరో ప్రావర్టీ ప్రణాళిక పెట్టుకున్నాం

## రాహుల్ తో రేవంత్ భేటీ..

### ఆ ఆరుగురిపై చర్చ – కీలక నిర్ణయం..!!



**న్యూఢిల్లీ ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ పార్టీ అధినాయకత్వంతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో పాటుగా.. మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పైనా రేవంత్ పార్టీ ముఖ్య నేత రాహుల్ తో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఆరుగురుకి అవకావం పైనా ప్రతిపాదలు కోరారు. ఇక, టీపీసీసీకి కొత్త ఇంఛార్జ్ రావటంతో.. పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యల పైన నిర్ణయాలు తీసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ పార్టీ అధినాయకత్వంతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో పాటుగా.. మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పైనా రేవంత్ పార్టీ ముఖ్య నేత రాహుల్ తో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఆరుగురుకి అవకావం పైనా ప్రతిపాదలు కోరారు. ఇక, టీపీసీసీకి కొత్త ఇంఛార్జ్ రావటంతో.. పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యల పైన నిర్ణయాలు తీసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. కులగణన పూర్తి చేయటంతో సూర్యాపేటలోనూ.. గద్వాల్ లోనూ ఏప్రిల్ నూ సభలు ఏర్పాటు చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఈ సభలకు రేవంత్ ను ఆహ్వానించనున్నారు. ఇక.. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పూర్తి చేసిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై తీసుకున్న నిర్ణయాలను పార్టీ నాయకత్వానికి వివరించనున్నారు. మంత్రివర్గ విస్తరణకు ఈ సారి ఆమోదం లభిస్తుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. మంత్రివర్గంలో ఎవరికి అవకాశం ఇవ్వాలనే అంశం పైన సామాజిక సమీకరణాల ఆధారంగా తుది జాబితా ఖరారు చేయను న్నారు. అదే విధంగా నామినేటెడ్ పదవుల భర్తీ పైన చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కు ముందే నామినేటెడ్ పదవులు భర్తీ చేయటం ద్వారా పార్టీలో జోష్ వస్తుందని భావిస్తున్నారు. అందులో భాగంగా ఈ పదవుల ఖరారు పైన నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

## కూటమిలో ఫొటోల కుస్తీ.. బాబు, పవన్ సైలెంట్..!





**విజయవాడ, ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** ఏపీలోని కూటమి ప్రభుత్వం ఫొటోల వ్యవహారం వివాదంగా మారుతోంది. ప్రస్తుతం కూటమికి సారథ్యం వహిస్తున్న టీడీపీలో అయితే.. ఈ ఫొటోల వ్యవహారం మరింతగా దుమారం రేపుతోంది. రాష్ట్రంలో గత ఏడాది కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరి ఫొటోలు పెట్టాలనే చర్చ తెరమీదికి వచ్చింది. వైసీపీ హయాంలోనే కాక గతంలో ప్రతి కార్యాలయంలోనూ అప్పటి ముఖ్యమంత్రి ఫొటోలను విధిగా పెట్టేవారు . అదేసమయంలో ఆయన ఫొటోలను పలు పథకాలపైనా ముద్రించే వారు కూటమి సర్కారు వచ్చిరావడంతో జగన్ ఫొటోలు తొలగించింది. వీటి స్థానంలో కూటమిగా బీజేపీ-టీడీపీ-జనసేనను ముందుకు నడిపించిన జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల ఫొటోలు పెట్టాలని సీఎం చంద్రబాబు నిర్దేశించారు. దీంతో ప్రస్తుతం అన్ని శాఖల కార్యాలయాలు, కలెక్టర్ ఆఫీసుల్లోనూ.. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల ఫొటోలు దర్శనమిస్తున్నాయి. ఇది గత కొన్నాళ్లుగా అన్ని ఆఫీసుల్లోనూ కనిపిస్తోంది. అయితే.. ఇప్పుడు బీజేపీ నుంచి కూడా ఫొటోల ప్రకటనలు వస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటు పరం కాకుండా ఉంచడంతోపాటు.. ఇటీవల బడ్జెట్‌లోనూ ఏపీకి సంబంధించి కీలక ప్రతిపాదనలు చేసిన తమ నేతలకు కూడా ప్రాధాన్యం ఉండాలని బీజేపీ నాయకులు కోరుతున్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ఫొటోను కూటమి ప్రభుత్వం అన్ని కార్యాలయాల్లోనూ పెట్టించాలని పట్టుబడుతున్నారు. అయితే.. ప్రస్తుతం గవర్నర్ కార్యాలయాల్లో మాత్రమే పీఎం ఫొటోలు ఉంటున్నాయి. మిగిలిన ఆఫీసుల్లో సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలే ఉంటున్నాయి. దీంతో తమ నాయకుడు నరేంద్ర మోడీ ఫొటోను కూడా జోడించాలని కమల నాథులు కోరుతున్నారు. ఇదిలావుంటే.. టీడీపీ నేతల వాదన మరోలా ఉంది. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఫొటోను కూడా కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలన్నది వారి డిమాండ్‌గా ఉంది. పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు 3 వేల కిలో మీటర్లకు పైగానే నారా లోకేష్ పాదయాత్ర చేశారని.. పార్టీని అధికారంలోకి తీసుకురావడంతోపాటు.. ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేయడంలో ఆయన పాత్ర ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే నారా లోకేష్ ఫొటో పెట్టాలన్న డిమాండ్ వినిపిస్తోంది. అయితే.. రాష్ట్ర వ్యాప్తంగా ఇంత జరుగుతున్నా.. సీఎం చంద్రబాబు కానీ, డిప్యూటీ సీఎం కానీ స్పందించకపోవడం గమనార్హం.

## ప్రజల నమ్మకాన్ని..ప్రభుత్వ ప్రతిష్ఠను నిలబెట్టాలి : హోంమంత్రి వంగలపూడి అనిత

### విజయవాడ జీఆర్టీ హోటల్ లో జరిగిన కీలక సదస్సులో హోంమంత్రి అనిత



**అమరావతి, ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** ఉయ్యాలలో ఉన్న పసిపాపలపై అత్యాచారాలు చాలా దురదృష్టకరమని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత వెల్లడించారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న తీరు ఆందోళనకరమన్నారు. విజయవాడలోని జీఆర్టీ హోటల్ వేదికగా జరిగిన డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో హోంమంత్రి అనిత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల నమ్మకాన్ని..ప్రభుత్వ ప్రతిష్ఠను నిలబెట్టేలా పని చేయాలని హోంమంత్రి స్పష్టం చేశారు. న్యాయవాదులందరినీ ఒకచోట చేర్చి సదస్సు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. పోలీస్,న్యాయవ్యవస్థల్లో మహిళా సాధికారత పెరుగుతుండడం శుభపరిణామమన్నారు. పోలీస్, ప్రాసిక్యూటర్ల సమన్వయంతోనే సత్వర న్యాయం సాధ్యమవుతుంద న్నారు. సర్వం కోల్పోయి వచ్చిన వారికి అండగా నిలబడాలని హోంమంత్రి పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి సమాజంలో ఏర్పడిందని హోంమంత్రి పేర్కొన్నారు. దొంగలు చాలా తెలివి మీరిపోయారన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరమన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలన్నారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో చాలా కేసులు ఛేదించొచ్చన్నారు. ఛార్జ్ షీట్, ఎఫ్ఐఆర్ నమోదైన నాటి నుంచి నిందితులకు శిక్షపడే వరకూ ప్రాసిక్యూషన్ పకడ్బంధీగా వ్యవహరించాలన్నారు. విజయనగరం జిల్లాలో రెండు కేసుల్లో నిందితులకు 6నెలలోపే శిక్ష వేయించగలిగామన్నారు. పోలీస్, న్యాయవ్యవస్థకు అవసరమైన వనరులు, వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. వాస్తవ పరిస్థితి తెలుసుకోవడం కోసం ప్రోటోకాల్ లేకుండా ట్రాఫిక్ లో ప్రయాణించి ప్రజల కష్టాలను తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు హోంమంత్రి తెలిపారు.


### పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్, రామవరప్పాడు, సాయివెంకటగణేష్ రెసిడెన్సీ, ఫ్లాటు నెం.జిఎఫ్-2 కాపురస్తుడు కత్తుల సోమశేఖర్‌రావు గారి కుమారుడు కత్తుల సుబ్రమణ్యం అను నేను ది.10-02-2025వ తేదీన రామవరప్పాడులోని మా ఇంటివద్ద నుండి రామవరప్పాడు సెంటర్‌కు జిరాక్సు తీసుకొను నిమిత్తం బైక్‌పై వెళ్తుండగా పాస్‌పోర్టు నెం.W9374427, విజయవాడలో ది.31/01/2023వ తేదీన జారీచేసిన పాస్‌పోర్టు ఉన్న కవర్ మార్గమధ్యంలో జారిపడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం.9963316979, 9393096799








IN THE COURT OF THE HON'BLE XII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA

O.S. No.57/2022

Between :

**Avutupalli Saraswathi Prasuna** ---- Plaintiff

And

**Kondeti Udaya Kumar & Another** ---- Defendants

**DEFENDANT NO.1 :**
KONDETI UDAYA KUMAR
S/o. Late Krishna Murthy,
D.No.33-14-5/B, 1st Floor,
Kadiyalavari Street,
Seetharama Puram, Vijayawada-2

పై నెంబరు SUIT లో మీరు Defendant No.1 అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు కోర్టు సమన్లు (Notice) పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం ది. 25-02-2025 తేదిన వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు ఉదయం గం.10-30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలెను. లేనిచో ఈ దావా మీకు పరోక్షముగా తీర్మానించబడును.

**(శ్రీ కోర్టు వారి అనుమతితో)**

**వాయిదా తేది : 25-02-2025**

**MATHI SYAM,** M.Com., LL.B., Advocate
# 30-9-7-, AB Homes, FF2,
Namburi Vari Street, Durga Agraharam, VIJAYAWADA-2
Cell : 9297051666


## ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దాం...

- క్రమశిక్షణతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట
- శిరస్త్రాణం ధరించడం ఒక ఫ్యాషన్ గా మారాలి...
- ప్రతీ ఒక్కరు బాధ్యతగల పౌరులుగా మెలగాలి.
- సృష్టి లో ప్రాణానికి మించిన విలువైన ఆస్తి లేదు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ





**విజయవాడ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** రహదారులపై జరిగే ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోకుండా రహదారుల భద్రత, రవాణా శాఖల సూచించిన నిర్దిష్ట ప్రమాణాలు పాటించటం తో పాటు ద్విచక్ర వాహన దారులు హెల్మెట్లను తప్పనిసరిగా ధరించి ఎన్టీఆర్ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు భాగస్వాములు కావాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమం గాంధీనగర్ లోని ఎన్జీజిఓ హోమ్ లో శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై వాహనాలతో ప్రయాణించే సందర్భంలో జరుగుతున్న ప్రమాదాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు కూడా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. చాలామంది వాహనదారులు తనకేమి ప్రమాదం జరగదు... తాను రోడ్డుపై చాలా జాగ్రత్తగా ఉంటాను అనే భ్రమలో ఉంటారన్నారు. కానీ ప్రమాదాలు అనేవి ఎప్పుడైనా.. ఎవరికైనా జరగవచ్చు అనే స్పృహను కలిగి ఉండటం తప్పనిసరి అన్నారు. రహదారులపై వాహనదారుల భద్రతపై నిరంతరం అవగాహన ప్రచార కార్యక్రమాలు జిల్లా రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే ఎన్నో ప్రాంతాలను గుర్తించి ప్రమాద నివారణ కోసం రహదారుల మరమ్మత్తులు చేయడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేశామన్నారు. అయినప్పటికీ కొంతమంది బాధ్యత లేని పౌరులు చేస్తున్న తప్పుల కారణంగా కొన్ని అవాంఛిత ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఒక ప్రమాదం జరిగితే ఆ ఒక్క వ్యక్తి కాకుండా అతనిపై ఆధారపడిన ఎన్నో జీవితాలు ప్రభావితం అవుతాయని పేర్కొన్నారు.


### దస్తావేజు పోయినది

విజయవాడ టౌన్, కృష్ణలంక, గంగానమ్మగుడి రోడ్డు, డోరు నెం.41-23/3-7 కాపురస్తురాలు బాడిత రాంబాబు గారి భార్య బాడిత లక్ష్మి అనే నేను మా ఇంటివద్ద నుండి గవర్నర్‌పేటకు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా కవర్‌లో ఉంచిన విజయవాడ జిల్లా రిజిస్ట్రారు కార్యాలయంలో నెం.3889/2009రుగా రిజిష్ట్రీ కాబడిన ఒరిజినల్ సేల్‌డీడ్ మరి కొన్ని కాగితములు కలిగిన కవర్ జారీ పడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడ కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగ పరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9494910562

# ఆలపాటి గెలుపు కోసం గూడూరు నాయకుల ప్రచారం



పెడన,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుట్స్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం గూడూరు మండల కూటమి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఆలపాటికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసినదిగా గూడూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో లో ఉపాధ్యాయులకు కరపత్రాలు పంపిణీ చేసారు. అలాగే ఓట్లు అడిగారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు మాజీ సర్పంచ్ పోతన రామోజి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి యన్ ఏ బేగ్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పోతన కృష్ణారావు బూత్ కన్వీనర్ బేతాళ స్వామి నలిగిలి కిరణ్ శీలం సునీల్ దోమతోటి సుధాకర్ కంభం పవన్ సాల కొండ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సబ్జెక్టు లేకుంటే యువత భవిష్యత్తు గాడాంధకారమే



విజయవాడ, ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : రాష్ట్ర ప్రభుత్వం పరిచయం చేయబోతున్న నూతన విద్యావిధానంలో ఇంటర్మీడియట్ స్థాయిలో చరిత్ర కు చోటేలేకపోవడం దురదృష్టకరమని యునైటెడ్ హిస్టరీ లెక్చరర్స్ అసోసియేషన్ అద్యక్షులు, పిడుగురాళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యపకులు పి. బాబూరావు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఆప్షనల్ సబ్జెక్టు గానూ మరియు సి. హెచ్. సీ గా కొత్త గ్రూప్ ను పరిచయం చేయమని ఎప్పటినుండో ప్రభుత్వానికి వినతులు ఇచ్చామని కాని ఇంటర్ బోర్డు ఈ విషయం లో తగువిధంగా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షురాలు, విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్. పామర్తి లీలావతి మాట్లడుతూ పోటీ పరీక్షలలో అతి కీలకమైన అంశం చరిత్ర అని, ఏ వ్యక్తి అయినా తన మూలాలను తెలుసు కుని ఉత్తేజితుడవుతాడని, కేవలం చరిత్ర గతానికి మాత్రమే పరిమితం కాదని భవిష్యత్ నిర్మాణానికి అది బంగారు సోపానమని అన్నారు. అన్ని గ్రూపులలో చరిత్ర ఖచ్చితంగా ఒక సబ్జెక్టు గా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని బోర్డు కు విన్నవించామన్నారు. ఇటీవలతమ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించేందుకు వచ్చిన గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు విన్నవించామని ఈ సందర్భంగా లీలావతి తెలిపారు.గౌరవ ఉపాధ్యక్షులు డాక్టర్ జీ. కాటయ్య మాట్లాడుతూ చరిత్రకు తగిన విలువ ఇవ్వకపోతే భవిత గాడాంధకారంలో కురుకుపోతుందని, పక్కరాష్ట్రమైన తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వం ఎంతో విలువ ఇచ్చి సింధు లిపిని పరిష్కరించిన వారికి 10కోట్లు బహుమతి ప్రకటిస్తే ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యనికి గురికావడం శోచనీయమని అన్నారు. వెంటనే అన్ని గ్రూపులలో చరిత్రను చదువుకునేలా బోర్డు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యదర్శి ఆనందకుమార్, సంయుక్త కార్యదర్శి ప్రసన్న, కోశాధికారి డి. విఠల్ బాబు, సభ్యులు మల్లికార్జునరావు, సౌమ్యనాయక్, తదితరులు చరిత్ర పట్ల బోర్డు తీరుపై విచారం వ్యక్తం చేశారు.

# జార్ఖండ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా శొంఠి నాగరాజు



పెడన,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : జార్ఖండ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ పెడన ఇంచార్జి శొంఠి నాగరాజు నియమితులయ్యారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నేషనల్ ఇన్చార్జి కొప్పుల రాజు ఉత్తర్వులు జారీ చేసారు. నెల్లూరు జిల్లా మాజీ ఐఏఎస్ నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం దేశవ్యాప్తంగా అన్ని వర్గాలతో కాంగ్రెస్ అధికారంలో రావడానికి కృషి చేస్తున్నటువంటి కొప్పుల రాజు కు జార్ఖండ్ ఇన్చార్జి ఇచ్చినందుకు ఏపీ రాష్ట్ర ఓబిసి చైర్మన్ సొంటి నాగరాజు శనివారం స్వయంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలియజేశారు. జార్ఖండ్ రాష్ట్రానికి ఇన్చార్జి గా నియమించిన ఎఐసిసి సిడబ్ల్యుసి రాహుల్ గాంధీ ఖర్గే కేసివేణుగోపాల్ కు కూడా నాగరాజు ధన్యవాదాలు తెలియజేశారు.

# పెడన పట్టణంలో వేంకటేశ్వర స్వామి వారి 21 వ వార్షికోత్సవం



పెడన,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : పట్టణంలోని శ్యామల నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి అలివేలు మంగా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఏకవింశతి 21వ వార్షికోత్సవం పడవల గౌరీపతిరావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు పృథ్వి నాగరాజు చేత స్వామి వారి కైంకర్యాలను ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు జరిగే ఈ వార్షికోత్సవంలో మొదటిరోజు ఆలయంలో శ్రీ విగ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం రక్షాబంధనం పూజా కార్యక్రమాలతో మొదలుకొని సత్యనారాయణ స్వామి వ్రతం, సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ సరస్వతి పూజ,సువర్ణ పుష్పాల సేవ,హారతి,ముత్యాల సేవ సహస్ర పసుపు కొమ్ముల అర్చన,బుధవారం స్వామివారికి శాంతి కల్యాణ మహోత్సవం నిర్వహించి స్వామివారిని పెడన పట్టణ పురవీధులలో ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శనివారం ఉదయం మహా విశిష్ట లడ్డు ప్రసాద నివేదన జరిపించి మధ్యాహ్నం 12 గంటలకు స్వామి వారి మహా అన్నదాన కార్యక్రమానికి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు.

# ప్రారంభమైన శ్రీ సూర్య లక్ష్మీనారాయణ కళ్యాణ బ్రహ్మోత్సవాలు



విస్సన్నపేట,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో స్వామివారి కల్యాణ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. స్వస్తిశ్రీ చంద్రమనేన క్రోధి నామ సంవత్సర మాఘమాసం బహుళ తదియ వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తములో శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామి వాళ్లకు గణపతి పూజ, పుణ్యాహవాచన, పంచ గవ్య ప్రాచన, దీక్షాధరణ అఖండ దీపారాధన, సర్వతోభద్ర మండపారాధన విశేష పూజలతో పాటు అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆలయ ధర్మకర్త గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు మీడియా సమావేశంలో తెలియజేశారు.

# స్వచ్ఛ దివస్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మొక్కలు నాటిన అధికారులు




విస్సన్నపేట,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో స్వచ్ఛ దివాస్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో చిన్న రాట్నాలు ఇన్చార్జి ఈవో పి ఆర్ డి హరికృష్ణ ఆధ్వర్యంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. బస్టాండ్ సెంటర్ హైస్కూల్ తదితర ప్రాంతాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారిని ఎం సుహాసిని ,మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి తదితరులు ఇతర మండల అధికారులతో పాటు మొక్కలు నాటే కార్యక్రమంలో హెల్త్ మరియు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లా కలెక్టర్ చే బహుమతులు అందుకున్న సెయింట్ జాన్స్ విద్యార్థులు....



కృత్తివెన్ను,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా కృష్ణా జిల్లా రవాణా శాఖ వారు ప్రజలకు రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణ హెల్మెట్ ధరించడం యొక్క ఆవశ్యకత, వివరిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించారు ఈ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థి దశ నుంచి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడానికి సెయింట్ జాన్స్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ క్విజ్ పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో అనేక మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ప్రథమ ద్వితీయ బహుమతులను సాధించిన సెయింట్ జాన్స్ విద్యార్థులకు శనివారం నాడు మచిలీపట్నంలోని పిల్ల రవాణా శాఖ వారు ఏర్పాటు చేసిన వార్షికోత్సవాల ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్న విజేతలు.. వ్యాసరచన పోటీలలో మొదటి ప్రైజ్ సాధించిన పి ప్రవల్లిక 9వ తరగతి రెండవ ప్రైజ్ సాధించిన కె. ప్రస్తుతి 9వ తరగతి. డ్రాయింగ్ విభాగంలో మొదటి బహుమతి సాధించిన విజేత ఏ. ఖతీజా 8వ తరగతి పి. రుతిక 8వ తరగతి క్విజ్ పోటీలలో మొదటి బహుమతి సాధించిన విజేత వై. కుసుమ శ్రీ 9వ తరగతి రెండో ప్రైస్ సాధించిన విజేత పి ప్రసన్న తొమ్మిదవ తరగతి. కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్న విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ సాబూజాన్ ప్రిన్సిపల్ ఝాన్సీ సాబు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు..

# కాకినాడ ప్రెస్ క్లబ్ కు భవనం కేటాయించండి

- సానుకూలంగా స్పందించిన కలెక్టరు షాన్ మోహన్

కాకినాడ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : కాకినాడ కలెక్టరేట్ కు సమీపంలో ఖాళీగా ఉన్న ఏదైనా ప్రభుత్వ భవనాన్ని కాకినాడ ప్రెస్ క్ల బ్(రిజిస్ట్రర్ నెం.383/2021)కు కేటాయించాలని క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ కలెక్టరు షాన్ మోహన్ కు విజ్ఞప్తి చేసింది. కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్లో కలక్టరును ఎగ్జిక్యూటీవ్ కమిటీ, పలువురు సీనియర్ జర్నలిస్టులు సంయుక్తంగా కలిసి క్లబ్ ఏర్పాటు,నిర్వహణ తదితర వివరాలను లిఖితపూర్వకంగా విన్నవించారు. కాకినాడలో ఐదేళ్ళ క్రితం కాకినాడ ప్రెస్ క్లబ్ ఆవిర్భావం..ఆపై ఎన్నికల నాటి నుంచి నేటి వరకూ కాకినాడ జర్నలిస్టుల మద్య నెలకొన్న విభేదాలు, వివాదాలను క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ కలక్టరుకు వివరించింది. గత ఐదేళ్ళుగా కాకినాడ ప్రెస్ క్లబ్ విశాలమైన అద్దె భవనంలో కొనసాగుతూ క్లబ్ సభ్యులకు(జర్నలిస్టు మిత్రులకు) విశిష్టమైన సేవలు అందిస్తుందని, ఈ నేపద్యం ఆర్థిక ఇబ్బందులు,అనేక సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుందని కలెక్టరు దృష్టికి క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ తీసుకొచ్చింది.దీనిపై కలెక్టరు స్పందించి కాకినాడ ప్రెస్ క్లబ్ రిజిష్ట్రర్ నెంబర్, సభ్యుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కాకినాడ ప్రెస్ క్లబ్ కు భవనాన్ని కేటాయించి న్యాయం చేస్తానని కలెక్టరు హామి ఇచ్చారు. కలెక్టరు సానుకూలంగా స్పందించడంపై క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. కలెక్టరును కలిసిన వారిలో క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీతో పాటు సీనియర్ జర్నలిస్టులు, సభ్యులు కలిసి సుమారు ముప్పై మంది వరకూ ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు



కృత్తివెన్ను,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : కృత్తివెన్ను మండలం మాట్లం గ్రామంలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసి రావు ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో టీడీపీ మరియు గ్రామ కూటమి నాయకులు ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్ డి ఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఓటు కలిగిన గ్రాడ్యుయేట్స్ అందరు తమ ప్రథమ ప్రాధాన్యత ఓటు 1 అంకె వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాట్లాం లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసే ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమాట్లాం గ్రామ సర్పంచ్ తిరుమాని పాండురంగారావు బర్రె పార్థసారథి బొడ్డు వెర్లవెంకయ్య టీడీపీ గ్రామ పార్టీ ప్రసిడెంట్, తిరుమాని తాతయ్య నీటి సంఘం నెంబర్ మోకా సత్యనారాయణ, తమ్ము నాగరాజు తిరుమాని సుబ్బరావు నీటి సంఘం నెంబర్ తిరుమా ని సాంబ మూర్తి తిరుమాని వేణు మరియు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పూర్ణహుతి తో ముగిసిన పెద్ద తిరునాళ్ళ



పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : శ్రీ తిరుపతమ్మ పెద్ద తిరునాళ్ళ మహోత్సవాలలో భాగం గా 5 వ రోజు శనివారం నిర్వహించిన పూర్ణ హుతి తో ఘనంగా ముగించారు.పూర్ణ హుతి కార్యక్రమాన్ని ఆలయం లోని హెూ మగుండం వద్ద వేద మంత్రాలతో శాస్త్రోకంగా నిర్వహించారు.ఆలయ ఈ. ఓ. కిశోర్ కుమార్, ఈ.ఈ. రమా, కళ్యాణ పీఠలపై కూర్చున్న అమ్మ వారి వంశీకులు, కొల్లా వారు, స్వామి వారి వంశీకులు కాకాని వారు,మరియు భక్తులు పాల్గొన్నారు, ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన, గోపి బాబు, ఆధ్వర్యంలో దేవస్థానం పురోహితులు శివరామ బట్ల ఆంజినేయశర్మ, పూర్ణహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దేవస్థాన కళ్యాణ మండపం లో భక్తులకు అన్ని ప్రసాద వితరణ చేశారు,ఆలయ ఈ ఓ,కిశోర్ కుమార్, ఈ ఈ రమా, ఏ ఇ ఓ లు ఉమా పతి, తిరుమాలేశ్వర రావు , సూపర్ డెంట్ శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రభుత్వ పలు శాఖలు, పోలీస్, విద్యుత్, పంచాయతీ రాజ్, రెవిన్యూ, వైద్య, అగ్ని మాపక, తదితర శాఖ ల అధికారులకు, పాత్రికేయులకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎస్ ఐ.అర్జున్, ఆలయ ఏ ఇ,లు రాజు, అరవింద్,సోసైటీ మాజీ అధ్యక్షులు కొల్లా, రఘు రామయ్య తదితరులు పాల్గొన్నారు,

# ఉపాధ్యాయ సంఘాలు సమస్యలపై పోరాటంమే కాక సేవా కార్యక్రమాలు సంతోషం - ఉమా మహేశ్వర రావు




పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : ఉపాధ్యాయ సంఘాలు సమస్యలపై పోరాటం మాత్రమే గాక సేవా రంగంలో కూడా ముందంజ వేయటం సంతోషకరమని ఎన్టీఆర్ జిల్లా సర్వ శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉమామహేశ్వర రావు అన్నారు. శనివారం పెనుగంచిప్రోలు కె.వి.ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డెమోక్రటిక్ పి ఆర్ టి యు నాయకులు పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ స్టడీ మెటీరియల్ ను ఉమామహేశ్వరరావు ఎంఈఓ డి రవీందర్ తో కలిసి ప్రధానోపాధ్యాయురాలు కే . జలజ కు అందజేశారు. ఈ సందర్భంగా డెమోక్రటిక్ పి ఆర్ టి యు రాష్ట్ర జిల్లా నేతలు ముక్కా సత్యనారాయణ,మర్రి ప్రభాకర్, బాణావతి రాము మాస్టారు, మాట్లాడుతూ తమ యూనియన్ తరపున భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి ప్రణాళికల రూపొందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయ సేవాదళ్ పతాకం కింద పలు విపత్తులలో సేవలు అందజేసిన తమ సంఘం ఇప్పటికే ప్రభుత్వ అభినందనలు కూడా పొందిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్టియు నేతలు వెంకట్రావు, నరేష్, పుల్లయ్య, వేగినేటి రమణ ఉపాధ్యాయులు బయ్యారపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాస కేంద్రాలుగా అంగన్వాడీలు

- మూడవరోజు కొనసాగిన శిక్షణ తరగతులు



మైలవరం,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరచడా నికి అభ్యాస కేంద్రాలుగా అంగన్వాడీలను మార్పు చేయడంతో అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేసే అంగన్వాడీ కార్యకర్తలకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నట్లు ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు పుల్లూరు సెక్టార్ సూపర్వైజర్ ఎ. శ్రీలక్ష్మి పేర్కొన్నారు. పోషన్ భీ-పడాయ్ భీ కార్యక్రమం లో భాగంగా మండలంలోని పుల్లూరు గ్రామ శివారు చిలుకూరువారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈ నెల 13 వ తేదీ గురువారం ప్రారంభమైన శిక్షణా తరగతులు మూడవరోజు శనివారం కూడా కొనసాగాయి.మూడవ రోజు శిక్షణ తరగతులలో సూపర్వైజర్లు శ్రీలక్ష్మి, షేక్ గౌసియా బేగం లు అంగన్వాడీ కార్యకర్తలకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. బాల్యవిద్య దాని ప్రాముఖ్యతపై పిల్లల ఆకాంక్షలను అర్థం చేసుకోవడానికి చేపట్టవలసిన సమూహ కార్యక్రమాలపై అలాగే పిల్లల పోషణకు సంబంధించి సూక్ష్మ పోషకలోపాలను గ్రహించి నివారణకు చేపట్టవలసిన నిర్వహణపై శిక్షణ ఇచ్చారు.లోపపోషణ నివారణ గురించి టాటా ట్రస్ట్ అసోసియేషన్ కోఆర్డినేటర్ దివ్యశ్రీ మాట్లాడుతూ పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు,ఆహారం మరియు ఎత్తు, బరులు గురించి వివరించారు. దివ్యాంగ పిల్లలు (స్క్రీనింగ్ చేరిక మరియు దివ్యాంగ పిల్లల కోసం అంగన్వాడి ప్రోటోకాల్, చేరిక హక్కులపై సమూహ చర్చ, పిల్లల పెంపకం పద్ధతులపై సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సమ్మిళిత సమూహాలు, బోధన పద్ధతులు టి ఎల్ ఎం (TLM) పై 3 రోజుల పాటు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 30 మంది అంగనేవాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

# శ్రీ వాసవీ కాలేజీలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు




పెడన ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : పెడన మండలం నందమూరు గ్రామంలోని శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు జరిగింది. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వాహన వినియోగదారులకు విద్యార్థులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సత్యనారాయణ కళాశాల కరస్పాండెంట్ కాకి కుమార్ బాబు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబా ప్రిన్సిపాల్ బి ఆర్ ఎస్ రెడ్డి ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అన్నదాతకు అండగా వాసంశెట్టి సత్యం..

- శివారు ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి
- అన్నదాతలకు వేసవిలో సాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి.
- ఇరిగేషన్ అధికారులను కోరిన కూటమి పార్టీ నాయకులు,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్



కాజులూరు,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : వేసవిలో సాగు నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న అన్న దాతకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అండగా నిలిచారు. కాజు లూరు మండలంలోని శలపాక గ్రామ శివారు రైతాంగం రబీ పంటకు సాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్నామంటూ రైతులు వాసంశెట్టి సత్యం దృష్టికి తీసుకురాగా,రైతాంగం పక్షాన శనివారం శలపాక గ్రామంలోని శివారు ప్రాంత పంట భూములను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. కాజులూరు మండలంలో సుమారు 14 వేల 720 ఎకరాలు భూమి సాగులో ఉండగా శలపాక గ్రామ శివారులో ఉన్న 100 ఎకరాలు (40 హెక్టార్లు)ఆయకట్టుకు నీటి ఎద్దడి ఉంది. ప్రస్తుత రబీ సీజన్లో చిరు పొట్ట దశలో ఉన్న పంటకు సక్రమంగా సాగునీరు అందకపోవడంతో రైతులు పక్షాన పంట పొలాలను సందర్శించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి నీటి కొరత లేకుండా చూడాలని కోరారు.కాజులూరు మండలానికి ఆలమూరు లాక్ కోరింగ కెనాల్ ద్వారా సాగునీరు వంతుల వారీగా ఇస్తున్నామని,రైతాంగం నష్టపోకుండా 100 ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఇరిగేషన్ అధికారులు హామీ ఇచ్చారు. ఈ సమస్యను జిల్లా కలెక్టరు దృష్టికి కుడా తీసుకెళ్లి ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా కృషి చేస్తానని రైతాంగానికి వాసంశెట్టి సత్యం హామీ ఇచ్చారు.తమ సమస్యను విన్న వెంటనే నేరుగా పంటపొలాలను పరిశీలించి, తమకు మద్దతుగా నిలిచిన వాసంశెట్టి సత్యం కు కాజులూరు మండల పరిధిలో ఉన్న రైతాంగం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులతో భేటీ అయిన మండల టిడిపి నాయకులు

- ఆలపాటికి మద్దతు ఇవ్వాలంటూ అభ్యర్థన



పెడన,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : ఈనెల 27వ తేదీన ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఉమ్మడి కృష్ణా జిల్లా గుంటూరు పట్టబద్రుల నియోజకవర్గం శాసనమండలి ఎన్నికలలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతు ఇవ్వాలని మండల టిడిపి నాయకులు శనివారం నాడు ఉపాధ్యాయులను కలిసి అభ్యర్థించారు. నందమూరు గ్రామంలోని పాఠశాలలో క్లస్టర్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులను వీరు ఓట్లు అభ్యర్థించారు. మండల టిడిపి అధ్యక్షుడు చెలపాటి వీరప్రసాద్ ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్ లు స్థానిక నాయకులను వెంటబెట్టుకుని ప్రచారంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ప్రజా సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉందని నాయకులు ఉపాధ్యాయులకు వివరించారు. టిడిపి తో పాటు బిజెపి జనసేన కూటమి బలపరిచిన ఆలపాటిని గెలిపించుకొని కూటమి ప్రభుత్వానికి మద్దతు పలకాలని వివరించారు. ఓటు వేసే విధానంపై మీరు అవగాహన కల్పించారు. ఈ ప్రచార కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు పరసా నాగరాజు కట్టా సురేంద్ర కానూరి క్రాంతి కుమార్ కట్ట బుల్లియ కోటేశ్వరరావు పరసా వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ గ్రాడ్యుయేట్ ఓటర్ల నాడీ సైలెంట్



విస్సన్నపేట,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల ఉద్యోగ గ్రాడ్యుయేట్ ఓటర్ల నాడి స్తబ్దతగా ఉన్నది. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఎంత టిడిపి బిజెపి జనసేన పార్టీల మద్దతుతో పాటు ప్రైవేటు విద్యాసంస్థల మద్దతు ఉన్న పిడి ఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు కు గతంలో ఆయన శిక్షణ ఇచ్చిన ఐఏఎస్, ఐపీఎస్ కోచింగ్ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సమస్యలపై సుదీర్ఘకాల పోరాటపటిమ వీటన్నిటిని మించి రాజకీయాలకతీతంగా పలు ఉపాధ్యాయ సంఘాలతో ముఖాముఖి పరిచయాలు గట్టి పోటీ ఇచ్చే పరిస్థితి ఉన్నదని సర్వత్ర అనుకుంటున్నారు. 3,46 వేలమంది గ్రాడ్యుయేట్ ఓటర్లు నమోదు కాగా అత్యధిక గ్రాడ్యుయేట్ ఓటింగ్ గుంటూరు జిల్లాలో ఉన్న వారిద్దరూ గుంటూరు జిల్లా వాసులైన కాని మండలాల స్థాయిలో ఉన్న ఉపాధ్యాయ సంఘాలు సైతం చాప కింద నీరులా కేఎస్ లక్ష్మణరావు గెలుపుకు నడుము కట్టినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా బళ్ళు ఓడలైనా ఓడలు బళ్ళు అయినా ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత కౌంటింగ్ వరకు ఆగవలసినదే కదా అని కోసమేరుపుగా చెప్పుకుంటున్నారు.

# ఎడిటోరియల్

## ఆరెస్సెస్ తో ఆరంభం...మమత కోట బద్దలవుతుందా ?

పశ్చిమ బెంగాల్ లో మూడు సార్లు వరసగా ముఖ్యమంత్రిగా చేసి బెంగాల్ లేడీ టైగర్ గా తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ పేరు తెచ్చుకున్నారు. ఆమె 2011 నుంచి అప్రతిహతంగా అధికారాన్ని కొనసాగిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ చరిత్రలో దాదాపుగా రెండున్నర దశాబ్దాల పాటు ఏలిన ఘనత జ్యోతిబసుకు ఉంది. ఆయన తరువాత ఎక్కువ కాలం పాలించిన వారు బుద్ధదేవ్ భట్టాచార్య. కమ్యూనిస్టులను గద్దె దించిన మమతా బెనర్జీ ఇప్పటికి పద్నాలుగేళ్ళుగా సీఎం గా ఉన్నారు. వచ్చే ఏడాది మే నెలతో ఆమె పదవీ కాలం 15 ఏళ్ళకు పూర్తి అవుతుంది. ఆ నెలలోనే ఎన్నికలు ఉన్నాయి. ఢిల్లీని స్వాధీనం చేసుకున్న బీజేపీ కదనోత్సాహంతో ఉంది. ఈసారి టార్గెట్ పశ్చిమ బెంగాల్ అనే అంటోంది. బెంగాల్ ని నిజానికి 2021లోనే గెలవాలని బీజేపీ తనదైన ప్రయత్నాలను ఎన్నో చేసింది. కానీ చిక్కలేదు అయినా సరే ఏకంగా 77 సీట్లు సాధించి బలమైన విపక్షంగా మారింది. అంతకు ముందు 2016లో జరిగిన ఎన్నికల్లో కేవలం 3 సీట్లు 10.16 శాతం ఓటు షేర్ తెచ్చుకున్న బీజేపీ 2021 లో అదనంగా 74 సీట్లను గెలుచుకుంది. ఆ పార్టీ ఓటు షేర్ అయితే 38.15 శాతానికి ఎగబాకింది.తృణమూల్ కాంగ్రెస్ కి ఈ పెరుగుదల వల్ల వచ్చిన నష్టం అయితే ఏమీ లేదు. ఆ పార్టీ కూడా 2016లో తెచ్చుకున్న 211 సీట్ల కంటే మరో నాలుగు అదనంగా దక్కించుకుని 215కి ఎగబాకింది. అంతే కాదు. 2016లో వచ్చిన 44.91 శాతం ఓటు షేర్ ని 2021 నాటికి 48.02 గా పెంచుకుంది. అంటే అదనంగా 3.11 శాతం దక్కించుకుంది అన్న మాట. మొత్తం 294 మంది సభ్యులు కలిగిన బెంగాల్ అసెంబ్లీలో ఈ రెండు పార్టీలే ఓట్లూ సీట్లూ తీసుకుంటే 2016లో 26 సీట్లు సాధించిన వామపక్షాలు కానీ 44 సీట్లు ఉన్న కాంగ్రెస్ కానీ జీరో నంబర్ కి పడిపోయాయి. అయితే ఈసారి ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తామని ఇప్పటికే మమతా బెనర్జీ ప్రకటించారు. దాంతో వామపక్షాలు కాంగ్రెస్ కలసి పోటీ చేయవచ్చు. బీజేపీ ఈసారి బెంగాల్ కోటను బద్దలు కొట్టి దీదీని మాజీ సీఎం చేస్తామని కంకణం కట్టుకుంది. అరవింద్ కేజ్రీవాల్ తో పాటుగా మమతా బెనర్జీ కూడా ఎక్కువగా మోడీని కేంద్రాన్ని విమర్శిస్తూ వస్తున్నారు. ఇండియా కూటమికి తామే సారధులుగా వారధులుగా చెప్పుకుంటున్నారు. అందువల్ల సొంత రాష్ట్రంలోనే ఓడించినట్లు అయితే కచ్చితంగా మమత ఇమేజ్ తో పాటు ఇండియా కూటమి కూడా వీక్ అవుతుందని బీజేపీ భావిస్తోంది. ఈ నేపధ్యంతో అన్ని అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుని బీజేపీ రంగంలోకి దిగుతోంది. పొరుగున ఉన్న బంగ్లాదేశ్ లో హిందువుల పట్ల అక్కడి ప్రభుత్వం అనుసరిస్తున్న మారణ కాండ కూడా పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో కీలకం కాబోతున్నాయని హిందువుల ఓట్లను ఏకీకృతం చేస్తాయని భావిస్తున్నారు. హిందువులకు రక్షణ కల్పించేది బీజేపీయే అన్నది జనంలోకి బాగా తీసుకుని వెళ్ళడానికి ఆరెస్సెస్ కూడా రంగంలోకి దిగుతోంది. ఈ నేపధ్యంలో కోల్కతాలో ఈ నెల 16న భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ఆరెస్సెస్ సిద్ధపడుతోంది. దానికి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో కోర్టుకు వెళ్ళి అనుమతిని ఆరెస్సెస్ నేతలు తెచ్చుకున్నారు. ఆరెస్సెస్ సభలో ఆ సంస్థ అధిపతి మోహన్ భగవత్ పాల్గొని ప్రసంగిస్తారు. ఆయన ఏమి మాట్లాడుతారు అన్నది సర్వత్రా ఆసక్తిని పెంచుతోంది. ఢిల్లీ హర్యానా మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ విజయం వెనక తెర వెనక కీలక పాత్ర పోషించిన ఆరెస్సెస్ బెంగాల్ లోనూ అదే వ్యూహాన్ని అమలు చేయనుందని అంటున్నారు. హిందువులకు రక్షణ విషయంలో ఆరెస్సెస్ మొదటి నుంచి పోరాడుతుంది. బెంగాల్ ప్రభుత్వం మీద ఆరెస్సెస్ ఏ రకమైన విమర్శలు చేస్తుంది అన్నది కూడా చర్చగా ఉంది. మొత్తానికి మమతా బెనర్జీ కోటను బద్ధలు కొట్టేందుకు ఆరెస్సెస్ ఆరంభం పలికింది అని అంటున్నారు.

## అలరించిన చెన్నై శ్రీను బాబు బృందం గాన లహరి



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముత్యాలంపాడు లోని అవతార్ మెహెర్ బాబా విజయవాడ సెంటర్ నందు అవతార్ మెహెర్ బాబా 131వ జన్మదినోత్సవ వేడుకల ఘనంగా నిర్వహిస్తున్న విషయం తెల్సిందే. ఈ సందర్భంగా శనివారం చెన్నై నగరం కు చెందిన శ్రీను బాబు బృందం వారిచే సంకీర్తనలు బాబా నామం వీనుల విందుగా సాగింది. ఈ కార్యక్రమంలో బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా సంకీర్తనలను భక్తి తో ఆలకించారు. అనంతరం బాబా కేంద్రం బాబా ఫోటో జ్ఞాపిక గా శ్రీను బాబు బృందం కు అందించారు. ఈ కార్యక్రమం శీలం రాధాకృష్ణ నిర్వహించారు. అనంతరం వందలాది మంది భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం తనిఖీ



**అనుమసముద్రంపేట ఫిబ్రవరి 15 (వార్తాప్రభ)** ఏఎస్ పేట లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం బాలిక శిశు అభివృద్ధి అధికారి టి.మమత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పరిశిరాలను వంటగది స్టోర్ రూమ్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పంచతంత్ర కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయినీలుతో మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్మీడియట్లో,నూరు శాతం రిజల్ట్ సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులు భద్రతా విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మమ్మ, అకౌంటెంట్ సరోజ,ఉపాధ్యానిలు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# 10 రోజుల పాటు భవాని హాస్పిటల్లో ఉచిత డయాబెటీస్ మెగా వైద్య శిబిరం

- పేదవారికి అందుబాటులో కార్పొరేట్ వైద్య సేవలు
- ఉచిత మెగా వైద్య శిబిరం బ్రోచరు ఆవిష్కరించిన భవాని ఆసుపత్రి వైద్య బృందం

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేదవారికి కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు తాము ప్రణాళిక సిద్ధం చేశామని భవానిపురం లోని నాగార్జున వీధిలో ఉన్న శ్రీ భవాని హాస్పిటల్ వైద్య బృందం శనివారం ఉదయం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ నెల 15 నుండి 25 తేదీ వరకు 10 రోజులు పాటుగా ప్రతి ఒక్కరికీ రూ 2 వేల విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. ఈ శిబిరానికి సంభందించిన బ్రోచరు ను వైద్య బృందం ఆవిష్కరించారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 12 గంటలు వరకూ ఈ వైద్య సేవలు అందించేందుకు తామంతా సిద్ధంగా ఉంటామని వారు ప్రకటించారు. విజయవాడ నగరంలో 24/7 అత్యవసర వైద్య సేవలు అందించే ""క్యాత్ ల్యాబ్, డయాలసిస్"" సౌకర్యం కలిగిన ఏకైక ఆసుపత్రి తమదని వారు వివరించారు. ఈ పదిరోజుల పాటుగా తాము అందించే ఈ ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని వైద్యులు ఈ సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్,జీర్ణకోశ,సాధారణ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు




డాక్టర్ వెనిగళ్ల చంద్ర శేఖర్ ,ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఏ శివరామకృష్ణ, ప్రముఖ నెఫ్రాలజీస్టు డాక్టరు భారతి కాసినబోయిన, చీఫ్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్, ఎన్ పి దిలీప్ కుమార్, ప్రముఖ ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ సి హెచ్ వెంకట్, ప్రముఖ యూరాలజిస్టు డాక్టరు అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ టికెట్లతో చిన్న భిన్నం అవుతున్న నిరుపేద కుటుంబాలు

- ఆర్థిక దోపిడికి గురవుతున్న కూలీలు
- ప్రేక్షక పాత్ర వహిస్తున్న పోలీసులు...... రెచ్చిపోతున్న దందా వ్యాపారులు?

**మచిలిపట్నం ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేద ,మధ్యతరగతి కుటుంబాలను ఛిద్రం చేస్తున్న చీకటి వ్యాపారం దందా ను కొంతమంది వ్యక్తులు చాటుగా నడుపుతున్నారు . రోజువారీ కూలీ పనులు చేసుకునే కార్మికులు, రోడ్డు పక్కన చిరు వ్యాపారస్తులు ఈ చీకటి వ్యాపారానికి వినియోగదారులు. ఒకప్పుడు పేకాట, మద్యం మాత్రమే పేద, మధ్యతరగతి కుటుంబాలలో సమస్యగా ఉండేది ఇప్పుడు మరొక రూపంలో పేద, మధ్య తరగతి కుటుంబాలను నాశనం చేస్తుంది. కష్టాన్ని నమ్ముకునే కార్మికులు, ఈ చీకటి వ్యాపార దందా లో డబ్బులు పోగొట్టుకొని కుటుంబాలను సైతం రోడ్డుపై పడేస్తున్నారు. ఈ చీకటి వ్యాపార దందాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడో నిషేధం విధించిన యదేచ్ఛగా ప్రతి సెంటర్లోనూ, షాపులు పెట్టుకొని మధ్యవర్తుల సహాయంతో వ్యాపార నిర్వహించడం కోసమెరుపుగా మారింది. మొదట్లో లక్షల్లో ఉండే ఈ వ్యాపారం ఇప్పుడు కోట్లకు పడగెత్తి అధికారులను శాసించేంత శక్తిగా ఎదిగింది.కృష్ణాజిల్లా కేంద్రంగా మచిలీపట్నం అడ్డగా కొనసాగుతున్న లాటరీ టికెట్లు వ్యాపారం గుట్టు చప్పుడు కాకుండా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. లాటరీ టికెట్ కు బానిసై కార్మికులు ప్రతిరోజు శ్రమించి సంపాదించిన తమ కష్టం ( కూలీ) తో లాటరీ టికెట్లు కొంటున్నారు. ఇది ప్రస్తుతం పేకాటకు మించిన లాభసాటి వ్యాపారంగా మారింది. నగరంలో ఉండే సామాన్యులు ఆశతో లాటరీ టికెట్లు కొనుగోలు చేసి ఆర్థిక దోపిడీ కి గురవుతున్నారు అనటంలో ఎటువంటి సందేహం లేదు. ఈ లాటరీ టికెట్ దందా నగరంలోని కొంతమంది వ్యక్తులు గుత్తాధిపత్యంలో కొనసాగుతోంది.నగరంలోని కొన్ని సెంటర్లలో మధ్యవర్తులు పేపర్ల పై లాటరీ టికెట్ల నెంబర్లు రాసుకొని గుట్టుచప్పుడు కాకుండా కార్మికులకు , పేద ,మధ్యతరగతి వర్గానికి చెందిన ప్రజలకు అమ్ముతున్నారు. గంపెడు ఆశతో ఒకరోజు కాకపోయినా ఒక రోజు ఐన అదృష్టం వరిస్తుందేమోనని, లాటరీ తో డబ్బులు వచ్చి తమ జీవితాలు మారతాయేమోనని ఎదురు చూస్తూ ఉంటారు. నగరంలో నిర్వహిస్తున్న లాటరీ టికెట్లు భూటాన్, తంగం, కొమరం, విష్ణు, స్వర్ణ లక్ష్మి, అనే పేర్లతో విక్రయాలు జరుగుతున్నాయి. 60 రూపాయల నుండి వెయ్యి




రూపాయల వరకు లాటరీ టికెట్లు అందుబాటులో ఉన్నాయి. రోజుకు కనీసం నాలుగు దఫాలలో అమ్మకాలు జరుపుతారు. రోజుకు నాలుగు సార్లు బోర్డు (లాటరీలో గెలుపొందిన టిక్కెట్ వివరాలు ) పడుతుంది అంటూ వినియోగదారులను నిలువెత్తుల మోసం చేస్తు వారి రెక్కల శ్రమను దోచేస్తున్నారు.అసలు టిక్కెట్లు కొంటేనే వాటిలో అదృష్టం కలిసొచ్చి లాటరీ తగలడం కష్టం, ఇంక వ్యాపారస్తులు నకిలీ టికెట్లు అమ్మితే లక్షల మంది ఆదృష్టం లాటరీ టిక్కెట్ల వ్యాపారస్తుల మోసం మాటున కొట్టుకుపోయినట్టే. ఆయా లాటరీ సంస్థల నుంచి టిక్కెట్లు కొంటే, నగరంలో నకిలీ టికెట్లు అమ్ముతూ కార్మికుల కష్టాన్ని లక్ష లో ఆర్థిక దోపిడీ చేస్తున్నారు. లాటరీ టికెట్ల వ్యాపారస్తులకు లక్షల నుంచి కోట్ల రూపాయలు దండుకుంటున్నారు.ఇంత వ్యాపారం జరుగుతున్న పోలీసులకు లాటరీ టికెట్లపై సమాచారం లేకపోవడం గమనార్హంగా కనిపిస్తుంది. కొంతమంది అధికారులకు మామూలు రూపంలో లాటరీ టికెట్ల వ్యాపారస్తులు నుండి ముడుపులు అందుతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి లాటరీ టికెట్ల వ్యాపారస్తులపై ఉక్కు పాదం మోపాలని పేద మధ్యతరగతి కార్మికులను ప్రజలను ఈ మహమ్మారి నుండి కాపాడాలని మహిళలు కోరుకుంటున్నారు.

# పరిసరాల పరిశుభ్రత పట్ల ఆసుపత్రుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట నెహ్రూ బొమ్మ సమీపంలో ఉన్న షేక్ రాజా సాహెబ్( ప్రసూతి మినీ జనరల్) ఆసుపత్రి వద్ద పరిశుభ్రత చర్యలు ఉద్యమంలా చేపట్టారు. నిత్యం ఎంతో రద్దీగా వుండే ఆసుపత్రి,దాని పరిసరాలను ప్రత్యేకంగా ఎంతో పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశుభ్రమైన,పచ్చనైన, ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్నిసాధించాలానే సంకల్పంతో ప్రతి నెల3వ శనివారం స్వచ్ఛాంధ్ర దివస్ నునిర్వహించటం జరుగుతుంది .ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం షేక్ రాజా సాహెబ్ హెల్త్ సెంటర్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు.పరిసరాలు, ఆవరణము , ఆసుపత్రి పరిసరము శుభ్రం చేశారు. ఆసుపత్రి సిబ్బంది తో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ పూనడం జరిగింది. దీనిలో భాగంగా తడి చెత్త, పొడి చెత్తమరియు హానికర చెత్తలను ఇంటి వద్దనే వేరు పరిచి వాటిని ఆకుపచ్చ,నీలం మరియు ఎరుపు రంగు డస్ట్ బిన్స్‌లో ఉంచాలని ప్రజలకు, రోగులకుఅవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డి సి



హెచ్ ఎస్ డాక్టర్ బి వి కే నాయక్,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శాంతి కిరణ్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ బిందు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, నివాస ప్రాంతాల్లో పరిశుభ్రతను ఒక బాధ్యతగా తీసుకోవాలి

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి




**కనిగిరి ఫిబ్రవరి 15 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర స్వయంగా చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేసి, రాళ్లను తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ లక్ష్యాలు పెట్టుకోవడమే కాదని, వాటిని ఖచ్చితంగా చేరుకునేలా



ప్రణాళికలు అమలు చేయాలని అధికారులకు అనంతరం డస్ట్ పిన్లపై అవగాహన కల్పించారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశుద్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం ఇంకా ప్రభుత్వం నిర్దేశించి లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మండల టిడిపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, అధికారులు,టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



# ఇంకుడు గుంతకు భూమి పూజ చేసిన కలెక్టర్

**పామిడి: ఫిబ్రవరి 15 వార్తా ప్రభ ప్రతినిధి**పామిడి మండల పరిధిలోని వంకరాజుకాలవ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద వన్నూర్ బి అనే లబ్ధిదారురాలి ఇంటి వద్ద ఇంకుడు గుంతకు జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. అనంతరం సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. త్వరితగతిన ఇంకుడుగుంతను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా ఉపాధి హామి కింద దరఖాస్తు చేసుకున్న పలు పనులను ఆయన పరిశీలించారు.

## విశ్రాంత ఆకాశవాణి ఎనౌన్సర్, రచయిత ఏ.బి.ఆనంద్ మృతికి నివాళి



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆకాశవాణి విజయవాడ, విశాఖలలో అనౌన్సరుగా సుదీర్ఘకాలం పనిచేసి పదవీ విరమణ పొందిన ఏ.బి.ఆనంద్ శనివారం ఉదయం విజయవాడ మాచవరంలోని తన నివాసంలో గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 86 సంవత్సరాలు. ఆయనకు భార్య అరుణకుమారి, కుమారుడు ఎ.రమేష్, కుమార్తె సి.పద్మజ వున్నారు. ఏబి ఆనంద్ వివాహం గోరా సారధ్యంలో జరిగింది. ఏ.బి.ఆనంద్ అనౌన్సరుగానే కాక నటుడిగా, సంపాదకుడిగా, రచయితగా ఎంతో ప్రఖ్యాతి గాంచారు. నాటక విభాగంలో నండూరి సుబ్బారావుతో కలిసి శిఫార్సు, హరహరమహదేవ, భక్త శబరి, వివేకానంద, రారాజు వంటి ఎన్నో నాటికల్లో ముఖ్యపాత్రలు పోషించారు. రచయితగా అనేక పుస్తకాలు రాశారు. ఎంతోమంది నటులను, రచయితలను ఆకాశవాణికి పరిచయం చేశారు. 8వ దశకంలో 'అభిరుచి' పేరుతో ఒక సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. మొదట రెడ్డిజ్యోతి', ఆ తర్వాత ఆ పత్రిక పేరును 'మనజ్యోతి'గా మార్చి మాసపత్రికగా నడిపారు. ఏ.బి.ఆనంద్ మరణానికి నివాళి అర్పిస్తున్నామని మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ,నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి యేమినేని వెంకట రమణ ఓ సంయుక్త ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం- కలెక్టర్ లక్ష్మిషా.






**రెడ్డిగూడెం ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వచ్ఛాంధ్రా – స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా క్లీన్ విలేజ్ – గ్రీన్ విలేజ్ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మిషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛాంధ్రా – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం జిల్లాలోని ప్రతి నెలా మూడో శనివారం ప్రతి గ్రామంలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించి గ్రామాలను శుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని కోరారు. మూడు విధాలుగా చెత్తను విడగొట్టడం ద్వారా (సోర్స్ – రిసోర్స్) సంపద సృష్టించుకోవచ్చని అధికారులకు, ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రెడ్డిగూడెం నుండి కుదప వెళ్లే రహదారిలో ఉన్న చెత్తను తొలగించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లావణ్య కుమారి, జిల్లా హార్టికల్చర్ అధికారి బాలాజీ కుమార్, తిరువూరు ఆర్డీఓ మాధురి, డిఎల్పీఓ ప్రసాద్, ఎండిఓ రమణ, తహసీల్దార్ సుశీలదేవి, విస్సన్నపేట ఎపిడి పార్థసారథి, ఈవోపిఆర్డి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన సుజనా చౌదరి

### శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం అధ్యక్షులు కేసనం భావన్నారాయణ



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చి ఎమ్మెల్యే సుజనా చౌదరి మాటను నిలుపుకున్నారని శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం అధ్యక్షులు కేశనం బావన్నారాయణ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా వన్ టౌన్ లోని కామాక్షి స్వర్ణకార సంఘం నేతలతో ఎమ్మెల్యే సుజనా సమావేశమయ్యారు. సుమారు ఎనిమిది వేల మంది స్వర్ణకారులు పని చేస్తున్న స్వర్ణకార సంఘం భవనానికి లిఫ్టు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలపడంతో లిఫ్టు ఏర్పాటు చేస్తానని సుజనా హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం సుమారు పది లక్షలతో శివాలయం వీధిలోని స్వర్ణకార సంఘం భవనంలో లిఫ్ట్ ఏర్పాటుకు శనివారం ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ స్వర్ణకార సంఘం నేతలతో కలిసి లిఫ్ట్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఇచ్చిన మాట ప్రకారం సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో లిఫ్టు నిర్మాణం చేపడుతున్న ఎమ్మెల్యే సుజనా చౌదరికు స్వర్ణకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ కార సంఘం ప్రధాన కార్యదర్శి ముందరపు పోతులూరి ఆచారి, కోశాధికారి సలీం, సెక్రటరీ టి భాస్కర్, బిజెపి నేతలు అవ్వారు బుల్లబ్బాయి, పైలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఉపయోగపడని రాజకీయాలు మానేద్దాం..విజయవాడలో పారిశ్రామిక రంగ అభివృద్ధి కోసం ఆలోచిద్దాం

**● విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ● ఏపి ఎం.ఎస్.ఎం.ఈ ఇండస్ట్రీయస్ అసోసియేషన్ ఫెసిలిటేట్ సెంటర్ సందర్శన ● ఉదయం రిజిస్ట్రేషన్ సెంటర్ ను ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్ ● ఆటో మొబైల్ రంగాన్ని అప్గ్రేడ్ చేసేందుకు ఆటోమొబైల్ రంగం పారిశ్రామికవేత్తల సలహాలు, సూచనలు ● రాజధాని అమరావతి ప్రాంతానికి స్పోర్ట్స్ సిటీ క్లస్టర్, లెదర్ క్లస్టర్, డిఫెన్స్ క్లస్టర్ తీసుకురావటం కోసం ఎంపి కేశినేని శివనాథ్ ప్రయత్నం**

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆటోమొబైల్ ఇండస్ట్రీను అభివృద్ధి చేయటమే లక్ష్యమన్న ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రతి అడుగు ముందుకు వేస్తున్నారు. ఒకప్పుడు హైదరాబాద్ కి ధీటుగా పారిశ్రామికంగా అన్ని రంగాల్లో ముందున్న విజయవాడకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను. ఆటోమొబైల్ రంగంతో పాటు ఇతర రంగాల అభివృద్ధి కావాల్సిన సలహాలు సూచనలు అందించాలి. రాజకీయాలు మానేద్దాం...విజయవాడ అభివృద్ధి గురించి ఆలోచిద్దామంటూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఆటోమొబైల్ ఇండస్ట్రీ పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమైన ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త సాధన కోసం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ) అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఆటోనగర్ లోని ఆంధ్రప్రదేశ్ ఎం.ఎస్.ఎం.ఈ ఇండస్ట్రీయస్ అసోసియేషన్ ఫెసిలిటేట్ సెంటర్ ను సందర్శించారు. ఈ సెంటర్లో ఉచితంగా ఏర్పాటు చేసిన ""ఉదయం"" రిజిస్ట్రేషన్ సెంటర్ ను ఎంపి కేశినేని శివనాథ్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ఎం.ఎస్.ఎం.ఈ ఇండస్ట్రీయస్ అసోసియేషన్ , విజయవాడ ఇండస్ట్రీయల్ మ్యానుఫ్యాక్చరింగ్స్ అసోసియేషన్ , జె.ఆర్.డి ఐలా సర్వీస్ సోసైటీ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో మహిళ పారిశ్రామిక వేత్తలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటోమొబైల్ రంగంలో పెరిగిన టెక్నాలజీని అందిపుచ్చుకోవటానికి, ఆటో మొబైల్ రంగానికి పునర్వైభవం తీసుకురావాటానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలనే అంశం పై పారిశ్రామిక వేత్తలతో మాట్లాడారు. వారి నుంచి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎపి ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ డి. రామకృష్ణ ఆటోమొబైల్ ఇండస్ట్రీ అభివృద్ధి కోసం తను తయారు చేసిన నివేదిక ఎంపి కేశినేని శివనాథ్ కు అందజేశారు.అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఒకప్పుడు హైదరాబాద్ కి ధీటుగా విజయవాడ ఆటోమొబైల్ ఇండస్ట్రీ వుండేది..ఆ పూర్వవైభవాన్ని తిరిగి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో ఒక ఇండస్ట్రీ కూడా రాష్ట్రానికి రాలేదు. అంతే కాదు కేంద్రప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అందించే పథకాలు, సబ్సిడీల గురించి ప్రజలకు అవగాహన కల్పించక పోవటం వల్ల ఎక్కువగా ఎవరు ఉపయోగించు లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో అవగాహన లేకపోవటం వల్ల ఎమ్.ఎస్.ఎమ్.ఈ ల స్థాపనలో రాష్ట్రం చాలా వెనకబడిందని.... ఎమ.ఎస్.ఎమ్.ఈలు నెలకోల్పటంలో తమిళనాడు,ఉత్తరప్రదేశ్




రాష్ట్రాలు ముందు వున్నట్లు తెలిపారు. . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయటం కోసం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించటం కోసం చాలా పథకాలు అమలు చేయటం తోపాటు, నిధులు కేటాయించిందన్నారు. ఒకే విధమైన పనిచేయాలనుకునే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఆటో మొబైల్ అసోసియేషన్స్ ఒక క్లస్టర్ గా ఏర్పడితే...కేంద్ర ప్రభుత్వం మొత్తం 90 శాతం సబ్సిడీ అందజేస్తుందన్నారు. 75 శాతం కేంద్ర ప్రభుత్వం, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని మిగిలిన పది శాతం మాత్రమే ఇండస్ట్రీ పెట్టాలనుకునే వాళ్లు పెట్టుకోగలిగితే చాలన్నారు.ఇలాంటి పథకాలు వినియోగించుకోని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు అభివృద్ధి చెందటానికి ముందడుగు వేయాలన్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలందరూ బిఎస్6 వాహనాల టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యం పెంపొందించుకునేందుకు ఎలాంటి సిల్క్ డెవలప్ మెంట్ సెంటర్ ఆలోచించుకుని చెప్పాలన్నారు. అలాగే రాబోయే కాలంలో నెలకొల్పబోయే ఇండస్ట్రీలకు అనుగుణంగా యూనివర్శిటీల్లో ఎలాంటి కోర్సుల్లో ప్రవేశ పెట్టాలనే అంశం పై కూడా ఆలోచించాలని సూచించారు. రాబోయే ఇండస్ట్రీ లకు అవసరమైన కోర్సులు విద్యాసంస్థలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ అంశాలతోపాటు ఇండస్ట్రీలను నెలకొల్పటానికి కావాల్సిన స్థలం, అవసరమైన ఇన్ ఫ్రా గురించి పూర్తి సమాచారంతో ఒక డాక్యుమెంట్ రెడీ చేస్తే అందరం కలిసి చర్చించుకుని కావాల్సిన వాటిని సీఎం చంద్రబాబు తో మాట్లాడి తెచ్చుకుందామన్నారు. అదే విధంగా అధికారంలో వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణం తో విజయవాడ నగరాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. పారిశ్రామికంగా పరిశ్రమలు నెలకొల్పేందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని చెప్పినట్లు పేర్కొన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు కి ఇండస్ట్రీల ఏర్పాటు కి స్థలం సరిపోవటం లేదు విజయవాడను గ్రేటర్ విజయవాడ గా మార్చాలని అడిగితే, త్వరలో గ్రేటర్ అమరావతి రాబోతున్నట్లు, అందులో విజయవాడ కార్పొరేషన్, అమరావతి కార్పొరేషన్ వుండనున్నట్లు చెప్పారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమైన ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త లక్ష్య సాధన కోసం తాను విజయవాడ పార్లమెంట్ నియోజవర్గ పరిధిలో ఫైలెట్ ప్రాజెక్ట్ గా 32 గ్రామాలు దత్తత తీసుకున్నట్లు ప్రకటించారు. ఈ గ్రామాలకు చెందిన 32 మంది వ్యక్తులను హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో ఉపాధి అవకాశాలపై వారం రోజుల శిక్షణ కార్యక్రమానికి పంపించటం జరిగిందన్నారు. వీరిని కలవటానికి ఆదివారం (రేపు) హైదరాబాద్ వెళుతున్నట్లు తెలిపారు. శిక్షణ ఇప్పించిన వారందరితో వారి గ్రామాల్లో ఆసక్తి కలిగిన వారికి శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. తన పార్లమెంట్ నియోజకవర్గంలోని 295 గ్రామాలను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. అంతకు ముందు ఎ.పి.ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ గౌరవ ప్రెసిండెంట్ బాయన వెంకట రావు మాట్లాడుతూ ఇప్పటి వరకు తమని కార్యాలయాలకు పిలిపించుకుని మాట్లాడే ప్రజాప్రతినిధులను చూశాను కానీ, తమ దగ్గరకి వచ్చి ఆటోమొబైల్ రంగం అభివృద్ధి కోసం సలహాలు , సూచనలు అడిగిన ఎంపి కేశినేని శివనాథ్ ఒక్కరే అంటూ కొనియాడారు. ఎంపి కేశినేని శివనాథ్ కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆటోనగర్ కి పున్వరైభవం తీసుకువచ్చే కార్యక్రమంలో భాగంగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దోనేపూడి దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీ ఎమ్.ఎస్.రామచంద్రరావు, విజయవాడ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సెక్రటరీ టి.వి.నాగేశ్వరరావు, జె.ఆర్.డి టాటా ఐలా సర్వీస్ సోసైటీ చైర్మన్ టి.వినోద్ బాబు, ఎపిఐఐసి ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గా ప్రసాద్, విజయవాడ ఆటో క్లస్టర్ డెవలప్ మెంట్ కంపెనీ లిమిటెడ్ ఎమ్.డి అండ్ చైర్మన్ ఎ.శివ నాగేశ్వరరావు లతోపాటు అసోసియేషన్ సభ్యులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

## వాస్తవాలు వక్రీకరించడం భావ్యం కాదు

**ఉద్దేశ పూర్వకంగా సోషల్ మీడియా లో జనసేన పార్టీ పై అసత్య ప్రచారం**

**పోలిశెట్టి తేజ నిర్ణయం వ్యక్తి గతం- పార్టీ అండతోనే ఎదిగారు**

**ఎప్పటికైనా తేజ జన సైనికుడే**



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇబ్రహీంపట్నం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మలపాలెం ఎంపీటీసీ సభ్యుడు పోలిశెట్టి తేజ రాజకీయాలకు దూరంగా కావటం కుటుంబ వ్యక్తిగత కారణాల వలన తీసుకున్న నిర్ణయం అని పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు కొండపల్లి మున్సిపాలిటీ జనసేన పార్టీ నాయకులు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో కొన్ని రోజులుగా జనసేన పార్టీపై కొందరు ఉద్దేశపూర్వకంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. జనసేన పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని అందరూ ఐకమత్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు మరియు ఎంపీటీసీ సభ్యుడు పోలిశెట్టి తేజ తన తండ్రి చివరి కోరిక మేరకు రాజకీయాలు కు దూరంగా ఉండాలని రాజీనామా చేశారని, ఆయనను బుజ్జగించేందుకు పార్టీ తరఫున పూర్తి ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. పార్టీ అండతోనే తేజ ఎదిగారని ఆయనకు అన్ని విధాలుగా మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల గాంధీ సహకరించాలని తెలిపారు. ఆయన ఎప్పటికీ జన సైనికుడేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్, కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, ఆ పార్టీ నాయకులు ఎర్రం శెట్టి నాని, బాబి, వీర మహిళలు అనిత, లక్ష్మి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ ను కలిసిన పశు వైద్య విద్యార్థులు



**విజయవాడ:ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉపకార వేతనం పెంపును కోరుతూ సమ్మె చేస్తున్న శ్రీవెంకటేశ్వర వెటర్నరీ వర్సిటీ విద్యార్థులు గన్నవరం ఎయిర్ పోర్టు వెలుపల రాష్ట్ర విద్య, ఐటీ ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను తెలియ జేస్తూ...గత 13 సంవత్సరాలుగా మేము విశ్వవిద్యాలయ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అనేక మార్లు మా సమస్యలపై విన్నవించినా పరిష్కారం కాలేదు. వెటర్నరీ యుజి ఇంటర్న్లు, పిజి స్కాలర్లు, పిహెచ్డి పరిశోధకులకు వైద్య కోర్సులతో సమానంగా స్టైఫండ్ ను ఇవ్వాలని కోరారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రతి సంవత్సరం 15% చొప్పున స్టైఫండ్ను పెంచాలని విజ్ఞప్తి చేశారు. పశు సంవర్ధక మంత్రి అచ్చెన్నాయుడితో మాట్లాడి పశువైద్య విద్యార్థుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

## యువతరం ప్రతిభకు సాధన తోడవ్వాలి.

**● సాహితీవేత్త డాక్టర్ యల్లాప్రగడ**
**● ముగిసిన వచన కవిత్వ కార్యశాల**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 15:(వార్తా ప్రభ ప్రతినిధి)**యువతరం ప్రతిభకు సాధన తోడైతే అద్భుతమైన కవిత్వం ఆవిష్కృతమవుతుందని ప్రముఖ సాహితీవేత్త, గుంటూరు హిందూ కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న 'వచన కవిత్వ రచన కార్యశాల' శనివారం ముగిసింది. ముగింపుసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లికార్జునరావు మాట్లాడుతూ సమాజ ఇతివృత్తాలన్నీ కవిత్వానికి వస్తువు అవుతాయన్నారు. మనసులోని అనుభూతిని అక్షరాల్లో ఆవిష్కరించే నేర్పు గురించి ఆయన వివరణాత్మకంగా ప్రసంగించారు. సాహిత్య విమర్శకులు బండ్ల మాధవరావు వచన కవిత్వ రచనకి ఎంచుకోవాల్సిన వస్తువు, కవితా నిర్మాణం, శైలి గురించి ఉదాహరణలతో వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ మాతృభాషలో రచన పట్ల విద్యార్థులకు ప్రేరణ కలిగించడం లక్ష్యంగా కార్యశాల నిర్వహించామన్నారు. స్పందన లేని మనసు ఉండదని, మనలో కలిగే స్పందనలను కవిత్వంగా మారిస్తే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయన్నారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ జి.నాగరాజు మాట్లాడుతూ మొత్తం 9 కళాశాలల నుంచి 91 మంది డిగ్రీ విద్యార్థులు కార్యశాలలో పాల్గొన్నారని తెలిపారు. 'యువతరం' అంశం పై నిర్వహించిన కవితల పోటీ విజేతలకు అతిథులు బహుమతులు అందించారు. మొదటి బహుమతి పి.మెహరాజ్ ఖానం (ఎస్.ఆర్.ఎస్.వి. బీఈడీ కాలేజీ), రెండవ బహుమతి కె.ఎల్.రాధశ్రీ (సిద్ధార్థ మహిళా కళాశాల), తృతీయ బహుమతి జె.సౌమ్య (ఆంధ్ర లయోలా కళాశాల) అందుకున్నారు. తెలుగు అధ్యాపకులు ఆర్.జితేంద్ర కుమార్, డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## పోరాటాల కోసం కాదు.. సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించాలి

**● విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పిలుపు ● కె.బి.ఎన్. కాలేజీలో ఉపాధ్యాయులతో సమావేశం ● ఉపాధ్యాయులకి ఎన్నికల ప్రచార కరపత్రాలు పంపిణీ చేసిన ఎంపీ ● గత ప్రభుత్వ విధానాలను ధైర్యంగా వ్యతిరేకించింది ఉపాధ్యాయులే ● ఆలపాటి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేసిన ఎన్డీయే కూటమి నాయకులు**

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమాజానికి ప్రతిభావంతులైన పట్టుభద్రలను అందించే మేధా సంపత్తి కలిగిన ఉపాధ్యాయులు, లెక్చరర్స్ ఈ నెల 27న జరిగే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోరాటాల కోసం కాకుండా, సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శనివారం కె.బి.ఎన్ కాలేజీ లో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.అనంతరం తొలి ప్రాధాన్యత ఓటు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి వేసి గెలిపించాలంటూ ఉపాధ్యాయులకి ఎన్నికల ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే కె.బి.ఎన్. కాలేజీ క్యాంటీన్ లో ఉపాధ్యాయులతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ టీ తాగారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.గత ప్రభుత్వ దుర్మార్గాన్ని ధైర్యంగా ఎదిరించి రోడ్లపైకి వచ్చి ప్రజల్లో చైతన్యం నింపింది ఉపాధ్యాయులే అన్నారు. మధ్యతరగతి పిల్లలకు విద్యనందించే విద్యా సంస్థలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. యువత భవిష్యత్తు బాగుండాలంటే విద్య చాలా అవసరం.విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అందుబాటులో ఫీజులు పెట్టి నాణ్యమైన విద్యను కెబిఎన్ కాలేజీ యాజమాన్యం అందిస్తుందన్నారు. ఈ సంస్థ ఈ విధంగా అభివృద్ధి చెందటానికి ముఖ్య భూమిక ఉపాధ్యాయులదేనంటూ వారిని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీఎం చంద్రబాబు యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టారని తెలిపారు. సీఎంచంద్రబాబు నాయుడు ఒక వైపు సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్రాభివృద్ధి చేస్తున్నారని, ఇక మే ,జూన్ నెల నుంచి రైతు భరోసా, తల్లి వందనం, మహిళలకు ఉచిత



బస్సు పథకాలు అమలు కాబోతున్నట్లు తెలిపారు. ప్రతి పక్షంలో వున్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాడామని అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.పి.వి.వి గ్రూప్ ఇన్స్టిట్యూట్స్ ఎ.వో డాక్టర్ వి.నారాయణ రావు, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా , సయ్యద్ రఫీ, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ డూండి రాకేష్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, టిడిపి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు, కార్పొరేటర్లు ఉమ్మడి చంటి, అప్పాజీ, రాజేష్ లతో పాటు పశ్చిమ నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులతో కిట కిటలాడిన తొలి తిరుపతి





**పెద్దాపురం, ఫిబ్రవరి 15, ( వార్తాప్రభ ) :**కాకినాడ జిల్లా పెద్దాపురం మండల ంలో వేంచేసి ఉన్న శ్రీ శృంగార వల్లభ స్వామివారి దేవస్థానం శనివారం భక్తులతో కిట కిటలా డింది.ఇరవై ఐదు వేలు మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ద్వారా రూ.3,09,800, అన్నదాన విరాళం కింద రూ.92,926,కేశ ఖండన ద్వారా రూ.7,400, తులా భారం ద్వారా రూ.550, లడ్డు ప్రసాదం ద్వారా రూ.33,615, మొత్తం రూ.4,44,291 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు.దేవస్థానం తరుపున భక్తులకు ఉదయం పులిహొర ప్రసాదం ఉచితంగా పంపిణీ చేశారు.సుమారు పదివేల మంది భక్తులు అన్న ప్రసాదం కూడా స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పాదగయా క్షేత్రంలో హుండీ లెక్కింపు

**- ఆదాయం రూ.11,61,650**




**పిఠాపురం, ఫిబ్రవరి 15, ( వార్తాప్రభ) :**పిఠాపురం పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి హుండీ ఆదాయం రూ.11,61,650 వచ్చినట్లు, దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి కట్నాం జగన్మోహన్ శ్రీనివాస్ తెలిపారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వడ్డీ ఫణీంద్ర కుమార్ సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం శనివారం దేవస్థానం ప్రాంగణంలో జరిగింది.నోట్లు రూపంలో రూ. 10,42,690, చిల్లర రూ. 1,18,960, మొత్తం రూ.11,61,650 ఆదాయం వచ్చింది.ఈ కార్యక్రమంలో భక్త బృందం సభ్యులు,పుర ప్రముఖులు ,బ్యాంక్ సిబ్బంది,భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత,.

**చెక్కులను అందజేసిన సర్పంచ్, ఎంపీటీసీ, చెన్నకేశవరావు (కేసిబాబు).**



**రెడ్డిగూడెం ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్ర సాదు , మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి సహాయ సహకారములతో మం జూరు కాబడిన ముఖ్య మంత్రి సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు శనివారం,రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురం లో అందజేశారు. 4 గురు లబ్ధిదారులకు రూ.1,57 ,874 రూపాయలు మంజూరయ్యాయి. ఈ చెక్కులను,చెక్కులతోపాటు సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో సర్పంచ్, మరియు చెన్నకేశవరావు (కేసిబాబు) మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. సీఎం చంద్రబాబు కి , శాసన సభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్, నాగేశ్వరరెడ్డికు, మరియు స్థానిక తెలుగుదేశం నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సర్పంచ్,మరియు చెన్నకేశవరావు (కేసీబాబు) ఆకాంక్షించారు.

## ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంలో పదకొండవ ఎడిషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025

**నేరేడ్మెట్, ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టీ20 మ్యాచ్ ల సందర్భంగా రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ గారు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావటం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ద్విచక్ర వాహనాలు మరియు కార్లకు విశాల ప్రాంగణంలో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పరిసరాల శుభ్రతకు సంబంధించిన కేంద్రప్రభుత్వ స్వచ్ఛభారత్ పథకం ను ప్రమోట్ చేస్తూ ఏర్పాటు చేసిన హోర్డింగ్ మీద సీపీ గారు సంతకం చేశారు.

# ప్రజల జీవన నాణ్యతకు స్వచ్ఛతే ఏకైక మార్గం

- ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి
- స్వచ్ఛాంధ్రలో జిల్లాను నెం.1గా నిలిపేందుకు కృషిచేయాలి
- స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 15(వార్తా ప్రభ ప్రతినిధి):** మనం బాగుంటే సమాజం బాగుంటుంది.. సమాజం బాగుంటే మనం బాగుంటాం.. ప్రజల జీవన నాణ్యత పెరగాలంటే స్వచ్ఛతా మార్గం చాలా ముఖ్యమని, ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.నెలలో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఇంకుడుగుంతలను పరిశీలించడంతో పాటు ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రం ద్వారా ఉత్పత్తి చేసిన కంపోస్ట్ ఎరువు విక్రయ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు విజయవంతమయ్యాయని, ఈ నెల మూడో శనివారం కూడా సోర్స్-రిసోర్స్ ఇతివృత్తంతో ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ స్వచ్ఛతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోర్స్ వద్దే చెత్తను వేరు చేయడం, దాన్ని సక్రమంగా వినియోగించుకోవడం, చెత్త నుంచి సంపద సృష్టించడంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇలా చెత్తను సద్వినియోగం చేసుకోవడం ద్వారా లభించే మొత్తాన్ని గ్రామాభివృద్ధికి ఉపయోగించుకోవచ్చన్నారు. సర్క్యులర్ ఎకానమీకి ఇలాంటి వినూత్న చర్యలు చాలా కీలకమన్నారు. తడిచెత్త-పొడి చెత్తను ఇంటివద్దే వేరుచేసి అందించడం వల్ల తడి చెత్తను కంపోస్ట్ పిట్‌లో వేయడం ద్వారా దాదాపు 40 రోజుల్లోనే ఎరువుగా మారుతుందని.. కిలో రూ. 20 చొప్పున విక్రయించే ఈ ఎరువుకు మంచి డిమాండ్ ఉందన్నారు. రైతులు కూడా పెద్దఎత్తున వర్మీకంపోస్ట్‌ను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి విధానాలను పాటించకుండా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే అది డ్రెయిన్లలోకి చేరడంతో బ్లాక్ అయ్యే ప్రమాదముందన్నారు.

**ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి:** భూగర్భ జలాల వృద్ధితో పాటు స్వచ్ఛతకూ దోహదం చేసే ఇంకుడు గుంతలను ప్రతిఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని, గ్రామపంచాయతీలో పేరు నమోదు చేసుకుంటే రూ. 6 వేల మంజూరుతో నరేగా ద్వారా గుంతల నిర్మాణాన్ని పూర్తిచేసుకోవచ్చన్నారు. ప్రత్యేక చొరవలో భాగంగా శనివారం జిల్లాలో 1,365 గుంతల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. మండల, డివిజన్, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు కూడా స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, మన గ్రామం పరిశుభ్రంగా ఉంటే, మన మండలం పరిశుభ్రంగా ఉంటుంది.. మన మండలం పరిశుభ్రంగా ఉంటే మన జిల్లా, ఆపై రాష్ట్రం స్వచ్ఛతలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ.. స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

# సందేహించకుండా పరీక్షలు చేయిస్తే ఆరోగ్యం పదిలం

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 15 (వార్తా ప్రభ ప్రతినిధి):–** సందేహించకుండా, నిర్లక్ష్యం చేయకుండా చేయించుకునే పరీక్షలతో ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ఇబ్రహీంపట్నం మండలం సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వైద్య, ఆరోగ్య రంగంలో సూచికల్లో ప్రగతికి సంబంధించి ఆరోగ్య కార్యకర్తల ద్వారా చేపట్టిన సమగ్ర ఆరోగ్య సర్వే (ఎన్ సీడీ 3.0)లో కలెక్టర్ పాల్గొన్నారు. ముందస్తు పరీక్షలు ఆరోగ్య భద్రతకు ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చుతాయో ప్రజలకు వివరించారు. బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ తదితర పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యలు ఏమైనా ఉంటే తొలిదశలోనే సరైన చికిత్స ద్వారా ఆరోగ్యకర జీవితాన్ని అనుభవించేందుకు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునీత శర్మ, ఇబ్రహీంపట్నం పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ఫర్హీన్, సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ సభ్యత్వానికి, జనసేన మండల అధ్యక్ష పదవికి తేజ రాజీనామా

- తన తండ్రి చివరి మాటకోసం రాజకీయాలకు శాశ్వతంగా దూరం
- ఇలాంటి రాజకీయ కారణాలు లేవు





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 15 (వార్తా ప్రభ ప్రతినిధి):–** తండ్రి మాట కోసం ఎంపీటీసీ సభ్యత్వానికి, పార్టీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తుమ్మలపాలెం ఎంపీటీసీ సభ్యుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి తేజ ప్రకటించారు. శనివారం ఇబ్రహీంపట్నంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గతంలో తుమ్మలపాలెం ఎంపీటీసీ సభ్యుడిగా పనిచేసిన తన తండ్రి పోలిశెట్టి శ్రీహరి రాజకీయ ఒడిదుడుకులు తెలిసి నేటి రాజకీయాల్లో తాను ఇమడలేనని రాజకీయాలకు దూరంగా ఉండమని చెప్పేవారన్నారు. రెండు రోజుల క్రితం తన తండ్రి హరిబాబు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించినట్లు చెప్పారు. తన తండ్రి చివరి కోరిక మేరకు ఎంపీటీసీ సభ్యత్వానికి, పార్టీ మండల అధ్యక్షుడి పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీయ కారణాలు, విభేదాలు లేవన్నారు. రాజకీయ విభేదాలతోనే రాజీనామా చేస్తున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తవమన్నారు. తాను ఎంపీటీసీ సభ్యుడిగా స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, ఇతర పార్టీల నాయకుల సహకారంతో తుమ్మలపాలెంలో రూ.35 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. తనను ఈ స్థాయికి చేర్చిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, నాయకులు, తుమ్మలపాలెం గ్రామ ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ కోసం పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూడటమే తన ఆశయమన్నారు. జనసేన పార్టీ సభ్యుడిగా కొనసాగుతూ జన సైనికుడిగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

# నా హత్యకు ఎన్టీటీపిఎస్ యాజమాన్యం కుట్ర

- కాలుష్యానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నానని నాపై కక్ష
- ట్యాంకర్ తో ఢీకొట్టేందుకు యత్నం
- ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి
- జనసేన పార్టీ నాయకులు అక్కల గాంధీ సంచలన ఆరోపణలు



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 15 (వార్తా ప్రభ ప్రతినిధి):–** తనను ట్యాంకర్ తో ఢీ కొట్టి చంపేందుకు డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ యాజమాన్యం కుట్ర పన్నిందని సంచలన ఆరోపణలు చేశారు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్ రావు(గాంధీ). దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. గత కొద్ది కాలంగా వి టి పి ఎస్ కాలుష్యానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తనపై కక్షగట్టినట్లు ఆరోపించారు. అందులో భాగంగానే విజయవాడ మీటింగ్ ముగించుకొని తిరిగి వస్తున్న తన వాహనాన్ని బూడిద టాంకర్ తో గుద్దించేందుకు ప్రయత్నం చేశారని, దీనిపై ఫిర్యాదు చేసేందుకు అధికారులను సంప్రదించగా కనీసం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, బూడిద మాఫియా, కాంట్రాక్టర్ల సహకారంతో కుట్రపన్నారని, తప్పకుండా కుట్ర కోణం దాగి ఉన్నందున విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్, కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, ఆ పార్టీ నాయకులు ఎర్రం శెట్టి నాని, బాబి, వీర మహిళలు అనిత, లక్ష్మి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు(ఈనెల 16) ఢిల్లీకి మంత్రి సవిత



**అమరావతి :ఫిబ్రవరి 15 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఢిల్లీలో జరుగుతున్న భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పాల్గొననున్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఆమె ఢిల్లీ బయలుదేరి వెళుతున్నారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసింది. ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన భారత్ టెక్స్ ఎగ్జిబిషన్ ఈ నెల 17వ తేదీ వరకూ నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన చేనేత సంస్థలతో పాటు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కూడా స్టాళ్లు ఏర్పాటు చేశాయి. ఈ ఎగ్జిబిషన్ నిర్వహణతో చేనేత వస్త్రాల అమ్మకాలు పెరగడంతో పాటు డిజైన్లు, దుస్తుల తయారీలో మెళకువులపై అవగాహన పెంపొందించుకునే అవకాశం ఉంది. భారత్ టెక్స్ ఎగ్జిబిషన్ లో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏపీ పెవిలియన్ ను ఏర్పాటు చేశారు. ఈ పెవిలియన్ లో ఆప్కో, లేపాక్షి సహా పలు ప్రైవేటు కంపెనీలు స్టాళ్లు ఏర్పాటు చేశాయి. ప్రధాని నరేంద్రమోడి ఆదివారం భారత్ టెక్స్ ను సందర్శించి, టెక్స్ టైల్స్ సంస్థ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హాజరుకానున్నారు. ఆది, సోమవారాల్లో ఢిల్లీలోని ఉండి, రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడుల కోసం ఎకానమిక్ డవలప్ మెంట్ బోర్డు ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో మంత్రి భేటీ కానున్నారు. రాష్ట్రంలో తయారవుతున్న చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ పెంచేలా కూడా భేటీలను వినియోగించుకునేలా మంత్రి సవిత ప్రణాళికలు రూపొందించుకున్నారు. మంత్రి వెంట పలువురు చేనేత, జౌళి శాఖాధికారులు ఢిల్లీకి వెళ్లనున్నారు.

# శ్రీసిటీలో వేడుకగా పుస్తకావిష్కరణ సభ

**- శేషాచల కొండకోనల్లో, సముద్రం, శ్రీగంధం పుస్తకాల ఆవిష్కరణ**



**తిరుపతి ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి):** శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో నిర్వహించిన పుస్తకావిష్కరణ కార్యక్రమం ప్రఖ్యాత రచయితలు, సాహిత్య విశ్లేషకులు, పుస్తక ప్రియులతో వేడుకగా సాగింది. ఇందులో ప్రముఖ పర్వతారోహకుడు, రచయిత, వక్త భూమన్ రచించిన శేషాచల కొండకోనల్లో పుస్తకాన్ని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆవిష్కరించగా, డా. కనుపూరు శ్రీనివాసులు రెడ్డి రచించిన సముద్రం మరియు శ్రీగంధం అనే రెండు తెలుగు కథా సంపుటాలను డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, సన్నారెడ్డి రాజగోపాలరెడ్డి విడుదల చేశారు. రచయిత భూమన్ తన స్వీయ అనుభవాలతో శేషాచల కొండల అందం మరియు ఆధ్యాత్మిక సారాన్ని వివరిస్తూ 'శేషాచల కొండకోనల్లో' పుస్తకాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. తన ప్రకృతి ప్రయాణాన్ని కళ్ళకు కట్టేలా దృశ్యరూపంలో పొందుపరిచారు. పాఠకులను ప్రకృతి ప్రేమికులుగా, ట్రెక్కింగ్ పట్ల ఆసక్తిని పెంచేలా పుస్తకాన్ని రచించారు. రైతులు, స్త్రీలు, మానవ సంబంధిత పలు అంశాలను లోతుగా స్పృశిస్తూ చిన్న చిన్న కథా సంపుటాలను రచయిత శ్రీనివాసులురెడ్డి తన సముద్రం, శ్రీగంధం పుస్తకాలలో చక్కగా పొందుపరిచారు. సాహిత్యం నాగరికతకు ఆత్మగా అభివర్ణించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, తరాలను తీర్చిదిద్దే స్ఫూర్తినిచ్చే కథల ద్వారా ఇది ముందుకు సాగుతుందన్నారు. సాహిత్య ప్రాభవాన్ని పెంపొందించడానికి శ్రీసిటీ కట్టుబడి ఉందన్నారు. తెలుగు సాహిత్యాన్ని ప్రోత్సహించడంలో శ్రీవాణి నిబద్ధతను ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం పునరుద్ఘాటిస్తుందని ఆయన పేర్కొన్నారు. డా. రవీంద్ర సన్నారెడ్డి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరగడం తాను గౌరవప్రదంగా భావిస్తున్నానని రచయిత భూమన్ అన్నారు. శ్రీసిటీలో విజ్ఞానం, సాంస్కృతిక వృద్ధిని పెంపొందించాలనే ఆయన దృష్టికి సరితూగే రీతిలోనే ప్రకృతి, మానవ సంబంధాలను స్పృశించే అంశాలతో తన పుస్తక సారాంశం ముడిపడి ఉందన్నారు. రచయిత డా.కనుపూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, కథ అంటే కేవలం పదాల సమాహారమే కాదు జీవిత ప్రతిరూపం అని వ్యాఖ్యానించారు. ఈ కథలను పాఠకులకు చేరువ చేయడంలో శ్రీసిటీ-శ్రీవాణి సహకారం అభినందనీయమన్నారు. సాహిత్యాభివృద్ధికి డా.రవీంద్ర సన్నారెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. పుస్తకావిష్కరణ అనంతరం ప్రముఖ సాహిత్య విమర్శకులు డా.ఆర్.ఎం.ఉమామహేశ్వరరావు, ప్రొఫెసర్ పేటశ్రీ, జింకా నాగరాజు, డాక్టర్ పెళ్లకూరు జయప్రద, డాక్టర్ పెరుగు రామకృష్ణ, రచనల సాహిత్య ప్రాముఖ్యత, కథన శైలి, ఇతివృత్త సంపన్నతపై తమ అవగాహనా దృక్పథాన్ని పంచుకున్నారు. సమకాలీన తెలుగు సాహిత్యంపై పుస్తకాల ప్రభావం, రచయితల విలక్షణమైన కథాకథన శైలి, కథనాలలోని భావోద్వేగ మరియు తాత్విక సమ్మేళనం, నేటి సమాజంలో ఇతివృత్తాల ప్రాముఖ్యతను వివరించారు. శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ (ఎస్‌కేయూ) మాజీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.కుసుమ కుమారి ప్రసంగిస్తూ రచయితలను అభినందించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళూరుపేట, శ్రీసిటీ ప్రాంతానికి చెందిన సాహిత్యాభిమానులు, పుస్తకప్రియులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ ప్రారంభం




**కాకినాడ, ఫిబ్రవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అంగరంగ వైభోగంగా ప్రారంభమైన హాకీ టోర్నమెంట్ కాకినాడ జిల్లా క్రీడాప్రాధికార సంస్థ మైదానంలోని ఆస్ట్రో టర్ఫ్ ఫీల్డ్ వేదికగా 2024-25 ఆలిండియా సివిల్ సర్వీసెస్ పురుషుల, మహిళల హాకీ టోర్నమెంట్ శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి బిందుమాధవ్ ముఖ్య అతిధులుగాను, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ఎస్ భావన అర్జున అవార్డు గ్రహీతలు ఎన్ మహమ్మద్ రియాజ్, పద్మశ్రీ ఎన్ ముఖేష్ కుమార్, సివిల్ సర్వీసెస్ క్రీడల బోర్డు కన్వీనర్ రాజ్ కుమార్ వర్మ విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో తొలుత డిఎస్ఏ క్రీడా మైదానంలోని హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ విగ్రహానికి అతిధులు పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు. అలాగే జాతీయ పతాకాన్ని, టోర్నమెంట్ పతాకాన్ని, రాష్ట్ర పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ రాష్ట్రాలు, ప్రాంతీయ క్రీడల బోర్డులకు ప్రాతినిధ్యం వహిస్తూ టోర్నమెంటులో పాల్గొంటున్న 44 హాకీ టీములు కన్నుల పండుగగా మార్చ్ పాస్ట్ పెరేడ్ నిర్వహించగా, ఆతిధ్యం ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా జట్టు క్రీడాకారిణి దుర్గాదేవి క్రీడా స్ఫూర్తితో టోర్నమెంట్ ను విజయవంతం చేస్తామని పాల్గొంటున్న జట్లు చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ టోర్మమెంట్ను ప్రారంభాన్ని ప్రకటించి బెలూన్లను ఎగురవేసారు. అలాగే అతిధులతో కలిసి ఆయన క్రీడా జ్యోతిని వెలిగించగా, మిరుమిట్లు గొలిపే బాణాసంచా వెలుగులతో క్రీడా ప్రాంగణం మెరిసింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఆలిండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్కు ఆతిధ్యం ఇచ్చే అవకాశం కల్పించినందుకు సివిల్ సర్వీసెస్ స్పోర్ట్స్ బోర్డుకు ధన్యవాదాలు తెలియజేశారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ క్రింద కాకినాడ డిఎస్ఏ మైదానంలో జాతీయ స్థాయి టోర్నమెంటులు నిర్వహించేందుకు అనువుగా అత్యుత్తమ ప్రమాణాలతో హాకీ ఫీల్డ్ను అభివృద్ధి చేయడం జరిగిందని, సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహణ ఇచ్చే స్ఫూర్తి, అనుభవాలతో మరిన్ని టోర్నమెంట్లకు ఈ హాకీ ఫీల్డ్ వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. టోర్నమెంట్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికి స్వాగతం పలుకుతూ క్రీడా స్ఫూర్తితో ఈవెంట్ ను విజయవంతం చేయాలని కోరారు. క్రీడలతో పాటు కాకినాడ జిల్లాలోని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాలను కూడా క్రీడాకారులందరూ తిలకించాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. తొలిసారి ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నామని, ఆతిధ్యం, ఆహారం వంటి అంశాలకు సంబంధించి ఏవైనా లోపాలు ఉంటే సర్దుకోవాలని, క్రీడాకారులు తెలియజేసే సూచనలను రాబోయే టోర్నమెంట్ల నిర్వహణలో పరిగణలోకి తీసుకుంటామన్నారు. టోర్నమెంట్ నిర్వహణలో వివిధ అంశాలను స్పాన్సర్ చేస్తూ ఆర్థిక సహకారాన్ని అందించిన కార్పొరేట్, వ్యాపార, పారిశ్రామిక సంస్థలు అన్నిటికి ఆయన పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో పాల్గొన్న క్రీడాకారులకు ఇది ఒక మధుర స్మృతిగా నిలిచి ఉండాలని ఆకాంక్షించారు.. అర్జునుడు గ్రహీత మహమ్మద్ రియాజ్ కుమార్తె క్వాష్ క్రీడలో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో రాణిస్తున్న షమీనా రియాజ్ను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, ఎస్పీ బిందు మాధవ్ ఘనంగా సత్కరించి ఆమెకు కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్ ఫౌండర్ రవిచంద్ర స్పాన్సర్ చేసిన లక్ష రూపాయల చెక్ ను అందజేశారు. అలాగే అర్జునా అవార్డు గ్రహీతలు మహ్మద్ రియాజ్, ముఖేష్ కుమార్లను, స్పాన్సార్ సంస్థల ప్రతినిధులను జిల్లా కలెక్టర్ సత్కరించారు. కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చింతూరు గిరిజన కళాకారుల కొమ్ము డ్యాన్సు, వైజాగ్ బల్దేవ్ మార్షల్ ఆర్ట్స్ సంస్థ విద్యార్థుల కర్రసాము, మ్యూజికల్ నైట్ ఆహూతులను అలరించాయి.

**ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2025 తొలి రోజు విజేతలు**

కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో నేటి నుంచి ప్రారంభమైన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2025 తొలిరోజు నిర్వహించిన పోటీల్లో హిమాచల్ ప్రదేశ్-హర్యానా జట్ల మధ్య జరగగా హర్యానా 14-0 తేడాతో హిమాచల్ ప్రదేశ్ జట్టుపై విజయం సాధించింది. అదేవిధంగా కర్ణాటక-పాండిచ్చేరి జట్ల మధ్య జరిగిన రెండో మ్యాచ్లో పాండిచ్చేరి 10-1 తేడాతో కర్ణాటక రాష్ట్రంపై విజయం సాధించింది.

# పేటలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు





**అనుమసముద్రంపేట ఫిబ్రవరి 15 (వారా_త్రభ)** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతినెల మూ డవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ గా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రసన్నకుమారి తెలిపారు.ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే అన్ని గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను గ్రామస్తులతో చేయించారు. అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఇళ్ల వద్ద సోక్ పిట్స్ ఏర్పాటు చేయించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను నిర్వహించారు.అలాగే బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలను వేయరాదని ప్రజలకు అవగాహన కల్పించారు.తడి చెత్త పొడి చెత్త వ్యర్థాలపై అవగాహన కల్పించారు.గ్రామాల్లో ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు. అలాగే ఎస్ డబ్ల్యూ పి షెడ్లలో వర్మి నింపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు కార్యదర్శులు ఉపాధి సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





లచ్చున్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ - క్లబ్ విస్మయి వారి ప్రాజెక్ట్స్ కు భూమి పూజ చేసి బ్రౌచర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి,పాల్గొన్నకంపెనీ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ మల్లాది కాశీ విశ్వనాథ్ దంపతులు, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, ప్రముఖ వ్యాపారవేత్త గుండేబోయిన కోటిప్రసాద్,గోగం బాల కోటేశ్వరరావు, అంగిరేకుల రామరాజు, బట్టా చిన్నబ్బాయి, బట్టా సాంబశివరావు,మసిముక్కు వాసు, దేవనబోయిన మాలకొండయ్య మరియూ కంపెనీ సిబ్బంది, పెద్ద ఎత్తున ఏజంట్లు,కష్టమర్లు పాల్గొన్నా చిత్రం **-వార్తా ప్రభ, విజయవాడ**

# ఆకాశవాణి అనౌన్సర్ ఆనంద్ మృతి బాధాకరం.. వసుధ



**గుడివాడ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** సుదీర్ఘ కాలం విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో రేడియో అనౌన్సర్ గా విశిష్ట సేవలందించి విశ్రాంత జీవనం సాగిస్తున్న ఏ బి ఆనంద్ మృతి ఎంతో బాధాకరమని గుడివాడ పట్టణ సాహితీ మిత్రులు నిర్వాహకుడు వసుధ బసవేశ్వర రావు విచారం వ్యక్తం చేశారు. ఏ బి ఆనంద్ గా రేడియో శ్రోతలందరికీ చిరపరిచితుడైన ఆరుమళ్ల బ్రహ్మానంద రెడ్డి రేడియో కార్యక్రమాల ప్రయోక్తగా, నటుడిగా, నాటక కర్త గా ఆధ్యాత్మిక ప్రసంగీకుడిగా, వక్తగా పేరు పొంది శ్రోతల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉన్నారని కొనియాడారు. చక్కని గాత్ర ధారణ, ఉచ్చారణ గల ఆయన వద్ద గతంలో ప్రయివేటు న్యూస్ ఛానెల్ లో న్యూస్ రీడర్ గా ఉన్న సమయంలో తాను ఎన్నో సూచనలు పొందానని, సాహిత్య వేదికలపై ప్రసంగించే తొలినాళ్ళలోనూ ఆయన సూచనలు పాటించేవాడినని జెప్పారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న తన రచనలపై శ్రేయోభిలాషిగా పలకరించి స్పందించే వారన్నారు.. కళారంగానికి ఆయన లేని లోటు తీర్చలేనిదని వసుధ ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్... సీఈఓ కన్నమ నాయుడు..



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కృష్ణాజిల్లా సీఈవో కన్నమ నాయుడు తెలియజేశారు. ఆయన ఈ కార్యక్రమంలో భాగంగా బంటుమిల్లిలోని బి ఎన్ ఆర్ కాలనీలో శనివారం నాడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాలనీవాసులకు కాలనీవాసులకు తడి పొడి చెత్త వేరు చేయడం సక్రమంగా చెత్త సేకరణ చేయడంపై అవగాహన కల్పించడంతోపాటు చెత్త నుంచి సంపద ఎలా సృష్టించాలో ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో చెత్త వేరు చేయడం ద్వారా మరల వాటిని ఉపయోగించడం, చెత్త నుంచి ఎనర్జీ ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణ వలన కలిగే లాభాలు, ఈ తడి చెత్త పొడి చెత్త అనేది ఇంటిలోనే వేరు చేసి ఇవ్వడం వలన కలిగి ఉపయోగాల గురించి ఆయన కాలనీవాసులకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా సి ఈ ఓ కె .కన్నమ నాయుడు తో పాటు, బంటుమిల్లి మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంపీడీవో కె శైలజ కుమారి, పంచాయితీ సెక్రటరీ డి ఝాన్సీ లక్ష్మి, మరియు సచివాలయ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది, సానిటరీ వర్కర్స్, బంటుమిల్లి బి ఎన్ ఆర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి ఆలపాటిని గెలిపించండి.. జనసేన శ్రేణులు



**గుడివాడ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** ఈ నెలలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ నిమిత్తం, మచిలీపట్నం పార్లమెంట్ సమన్వయ కర్తగా వ్యవహరిస్తున్న పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ గుడివాడ జనసేన పార్టీకార్యాలయానికి శనివారం విచ్చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 27వ తారీఖున జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయుచున్న కూటమీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించడానికి మన జనసేన పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలతో కలిసి కట్టుగా పనిచేసి అలపాటి రాజా విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ తెనాలిలో జనసేన ఎమ్మెల్యేగా పోటీచేసి గెలిచిన నాదెండ్ల మనోహర్ విజయానికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కృషి చేశారని, ఇప్పుడు మనం పూర్తి బాధ్యతతో మద్దతు తెలిపి ఆయన గెలుపునకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు మరియు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత నిరంతర ప్రక్రియ: కలెక్టరు ఆర్.మహేష్



**అమలాపురం,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** రహదారి భద్రత నిరంతర ప్రక్రియని వాహన చోదకులు పాదచారులు నిత్యం రహదారి నియమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2025 ముగింపు సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆటో డ్రైవర్లు వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ వాహనదారులు తమ వాహనాన్ని నడిపే టప్పుడు రహదారి భద్రతా నియమ నిబం ధనలు పాటించి ప్రమాదాలను నియంత్రించాలని,వాహనదారులు నడిపే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన పెంపొందిం చాలన్నారు.రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కోనసీమ జిల్లాలో భౌగో ళిక పరిస్థితులను బట్టి కాలువ గట్ల రోడ్లుపై పయనించేటప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ప్రస్తుతం ఉదయాన్నే విపరీతమైన మంచుతో రోడ్లు ఉన్నాయని ఆ సందర్భంలో కూడా వాహనదారులు మరింత జాగ్రత్తగా వాహనాలను నడపాలన్నారు కళాశాల విద్యార్థిని విద్యార్థులు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించి వాహనాన్ని నడపాలన్నారు. శిరస్త్రా ణం ధరించకుండా చిన్న పొరపాటు చేయడం వల్ల ఆత్మీయ జీవితంలో విషాదాన్ని నింపుతుందన్నారు రహదారి భద్రతను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ప్రాణం కంటే విలువైనది సమా జంలో మరొకటి ఉండ దని ఆయన స్పష్టం చేశారు. హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యస్థా నాలను చేరుకోవాలని సూచించారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్టు ను ధరించాలని, వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడ దన్నారు, ముఖ్యంగా వాహనాదారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు, అధిక వేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమ న్నారు, అదేవిధంగా ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని ఆటో డ్రైవర్లకు తెలియ జేశారు కళాశాలలో అవగాహన సదస్సులు కల్పించడంతోపాటు అర్హులైన వారికి డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయా లని సూచించారు. ప్రమాదాలు సంభవించిన వెంటనే గుర్తించి క్షతగాత్రులకు కొరకు 108 అత్యవసర వైద్య సేవలు వాహనానికి కాల్ చేయడం ప్రాథమిక చికిత్సలకు సిఫార్సు చేసి ఆదుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు వాహనదారులకు రహ దారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించడం జరిగిందని స్థానిక రవాణా శాఖ అధికారి డి. శ్రీనివాసరావు తెలిపారు రహదారులపై పయనించేటప్పుడు రోడ్డు నియమ నిబంధనలు సింబల్స్ ను తప్పని సరిగా పాటిస్తూ గమ్య స్థానాలను చేరుకోవాల న్నారు. మానవ తప్పిదాలు వల్ల 97% ప్రమాదాలు సంభవిస్తున్నా యని వీటిలో 65% కేవలం విద్యార్థుల రాష్ డ్రైవింగ్ హెల్మెట్లు ధరిం చకపోవడం వంటి సం ఘటనలే ఉన్నాయన్నా రు హెల్మెట్ తీసుకురాకపోతే పాఠశాలల్లో విద్యార్థులకు పార్కింగ్ కేటాయించరాదని కళాశాలల యజమా న్యాలకు షరతులు నియమించాలని సూచించడం జరిగింద న్నారు. డ్రాయింగ్ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా కలెక్టరు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసు, కాశి, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక వాహన పార్కింగ్ మరియు షాపుల అద్దె నిమిత్తం బహిరంగ వేలం

**కృతివెన్ను,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణ లో భాగంగా ఈనెల 17వ తేదీన శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానం వద్ద వాహన పార్కింగ్ తాత్కాలిక షాపుల అద్దె వసూల్ నిమిత్తం బహిరంగ వేలం (కృత్తివెన్ను) స్థానిక గుడి దిబ్బలో కొలువై ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద పార్కింగ్ మరియు తాత్కాలిక షాపుల అద్దె వసూలు లైసెన్స్ టెండర్( కం) బహిరంగ వేలం ఈనెల 17వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుండి డిపార్ట్మెంట్ అధికారులు పర్యవేక్షణలో నిర్వహించబడునని.... ఆసక్తి గలవారు తగిన ధరావత్తు తో హాజరు కావలసినదిగా ఒక ప్రకటనలో ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు ఈ నెల 25వ తేదీ నుండి మార్చి 1 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించడం కోసం దర్శనార్థం వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకొంటున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు

# గుడివాడ అభివృద్ధికి తొలి అడుగు పడింది - ఎమ్మెల్యే రాము

- నేషనల్ హైవే అధికారులు సహకారంతో ఎంపి బాలశౌరీ తాను చేసిన కృషి ఫలించింది..

గుడివాడ ప్రధాన రహదారులు ఆధునీకరణకు వన్ టైం అప్రూవల్ కింద కేంద్రం చర్యలు..



**గుడివాడ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** గుడివాడ అభివృద్ధి తొలి అడుగు పడిందని, అభివృద్ధికి తోడ్పాటుకు అందిస్తున్న పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరికి గుడివాడ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం పేర్కొన్నారు. శనివారం ఉదయం రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో వెనిగండ్ల రాము పాత్రికేయులతో మాట్లాడుతూ.. నేషనల్ హైవే 216 పరిధిలో ఉన్న గుడివాడ ప్రధాన రహదారులు ఆధునీకరణకు వన్ టైం అప్రూవల్లో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కొత్త గుడివాడ రూపకల్పనకు తెర వెనుక అనేక ప్రయత్నాలు చేస్తున్నా ఇప్పటికి నాలుగు సార్లు ఢిల్లీ వెళ్ళామన్నారు. ఇరు వైపులా ఎండ్ టు ఎండ్ వరకు రోడ్డు విస్తరణ, డివైడర్ స్ట్రీట్ లైట్ల ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. స్వచ్ఛమైన గుడివాడ రహదారులను త్వరలో చూడబోతున్నామని అన్నారు. అడ్డగోలు పార్కింగ్ ఇష్టరీతిన హాకర్స్, వ్యవహరించకుండా అధికారులతో కలసి పార్కింగ్ రూపొందిస్తామని పేర్కొన్నారు. నేషనల్ హైవే అధికారులు సహకారంతో ఎంపి బాలశౌరీ తాను చేసిన కృషి ఫలించిందన్నారు. రహదారి అభివృద్ధికి అడ్డంగులు తొలగాయన్నారు. స్వచ్ఛగుడివాడ రూపకల్పనకు సహకారం అందిస్తామని ఇప్పటికే స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ హామీ ఇచ్చారన్నారు. పరిస్థితులకు తగ్గట్టుగా ప్లాన్ రూపొందించి చిర-వ్యాపారులకు ట్రాఫిక్ అడ్డులేకుండా అవకాశమిస్తామన్నారు. దుమ్ము ధూళితో నిండి ఉండే గుడివాడ ప్రధాన రహదారుల రూపురేఖలను మార్చబోతున్నామన్నారు. తన కృషికి ఎంపి వల్లభనేని అందిస్తున్న తోడ్పాటు సహకారం మరువలేనిదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

# సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ కృషీ చేయాలి.. ఈ.ఓ. వాసు






**గుడివాడ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానము కార్యనిర్వాహణాధికారి (ఈ.ఓ.) యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దేవాదాయశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమంలో భాగంగా శనివారం గుడివాడ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము, భక్తులు, అర్చక స్వాములు దేవస్థానం సిబ్బంది అందరం కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఈ.ఓ. వాసు మాట్లాడుతూ సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. తదుపరి దేవాలయం, పరిసర ప్రాంతాలు అన్ని శుభ్రంగా ఉంచడమైనది. ఈ కార్యక్రమంలో భక్తులు సుమారుగా 25 మంది అర్చక స్వాములు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. తరువాత విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానములో కూడ స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు.

**షా గులాబ్చంద్ ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో.. :** 3వ శనివారంను పురస్కరించుకుని షా గులాబ్చంద్ ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో సోర్స్ రిసోర్స్ కార్యక్రమంలో భాగంగా పిచ్చిమొక్కలు తొలగించి కిటికీలు, తలుపులు టాయ్లెట్స్ పరిశుభ్రం చేశారు. అలాగే డస్ట్ బిన్, పుస్తకాల బాక్స్, ఫ్యాన్లు మొదలయిన వస్తువులను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి బీరం వెంకటరమణ ఆధ్వర్యాన గ్రంథాలయ పాఠకులు, సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ నిర్వహించారు.

**ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో.. :** అన్నే నరసింహారావు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం మెడికల్ సూపరిండెంట్ డా॥ ఇందిరాదేవి అధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని వైద్యులు, సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా॥ ఇందిరాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ అదేశాల మేరకు నెలలో 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అసుపత్రిలో చెత్తను తొలగించడం జరిగిందన్నారు. తొలుత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, శానిటేషన్ ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్స్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు






**దుండిగల్,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజా భోగ్ బండర్ కార్యక్రమంలొ ఎమ్మెల్యే వివేకానంద్, చైర్మన్ శంబిపూర్ కృష్ణ పాల్గొన్నారు, ప్రభుత్వం అధికారికంగా చెప్పట్టిన ఈ కార్యక్రమం శ్రీశ్రీ శ్రీ బావాలాల్ మహారాజ్, కౌన్సిలర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలొ ప్రజలు భారీ ఎత్తున్న హాజరయ్యారు. మేరమా యాడి సేవాలాల్ మహారాజ్ రాంరావ్ మహారాజ్ భోగ్ బండర్ కార్యక్రమంతో భవానిగడ్ తాండ 2 భక్తి పర్వశ్యం అయింది అనంతరం ర్యాలీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ వెంకట్ రామ్ రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్, యాదగిరి అగ్రికల్చర్ ఆఫీసర్ తులసి డిస్ట్రిక్ట్ హెచ్ డబ్ల్యు ఓ, కౌన్సిలర్లు జక్కుల కృష్ణయాదవ్ మహేందర్ యాదవ్ సాయి యాదవ్ విష్ణువర్ధన్ రెడ్డి పాక్స్ డైరెక్టర్ మోహన్ నాయక్ కార్బరి హాజీ నాయక్ నాయకులు అమర్ సింగ్ నాయక్ ప్రవీణ్ నాయక్ ప్రేమ్ సింగ్ నాయక్ రాజేష్ నాయక్ హనుమంతు నాయక్ శివనాయక్ రామ రాజు వెంకటేష్ దశరథ్ నాయక్ యాదగిరి నాయక్ నగేష్ నాయక్ విజయ్ నాయక్ మహిళా నాయకురాలు శాంత ప్రసాద్ నాయక్ రెడ్డి నాయక్ విజయ్ నాయక్ కుమార్ నాయక్ అనిల్ నాయక్, యూత్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

# పోలీస్ ప్రజలకు జవాబు దారిగా.. స్నేహభావంగా ఉండాలి : డిఎస్పీ ధీరజ్





**గుడివాడ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** ప్రజలకు ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది వారికి జవాబు దారిగా ఉంటూ, పోలీసులు ప్రజలతో స్నేహభావంతో ఉండాలని గుడివాడ సబ్ డివిజన్ పోలీసు అధికారి ధీరజ్ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక ట్రాఫిక్ పోలీసు స్టేషన్ డియస్పి ధీరజ్ విశాల్ తనీఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్కు సంబంధించి ఎస్.ఐ ప్రసాదరావు చర్చించి, కొన్ని సూచనలు చేశారు. అనంతరం అయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ఎప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. లారీలు రోడ్డు నిలపకుండా ఉండాలని ప్రత్యేకంగా లారీలు పట్టణంలో ఇష్టానుసారంగా రాకుడదన్నారు. లారీలకు కేటాయించిన సమయం లోనే లోడింగ్, అన్ లోడింగ్ చేయాలన్నారు. లారీలు వారికి కేటాయించి లారీ స్టాండులోనే లారీలు నిలుపుదల చేయాలన్నారు. అటో కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి కొన్ని సూచనలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, కారును ఉపయోగించే వారు సీటు బెల్ట్ను పెట్టుకోవాలన్నారు. ప్రతి వాహనదారుడు నిబంధలను పాటించాలన్నారు. వేగం కంటే ప్రాణం మిన్న అనే విధంగా వాహనాలు నడపాలన్నారు. యువత గంజాయికి బానిసలై ఎంతో మంది అసువులు బాయటం జరిగిందని.. గుర్తు పెట్టుకోవలన్నారు. పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ సిగిరెట్లు కాల్చకుండ ఉండేలా సిబ్బందితో అవగాహన చేయించడం జరుగుతుందన్నారు. పోలీసులతో ప్రతి ఒక్కరు స్నేహభావతో ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐలు భాగ్యవతి, రత్నరాజు, శంకరావు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిటాల గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీలు

**కంచికచర్ల,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** కంచికచర్ల మండలం పరిటాల గ్రామం లో జిల్లా వ్యవసాయ అధికారి విజయ కుమారి ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య నమోదు చేయటం తప్పనిసరి అని ఆ నమోదు ప్రక్రియ ప్రతీ రైతు సేవా కేంద్రంలో జరుగుతుందని రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఐ కె శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి కె. విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు దుర్గ చంద్రశేఖర్ , రఘు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గుడివాడ.. పరిశీలకురాలిగా 'యలగల నూకాలమ్మ'



**గుడివాడ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ బిసి మహిళా సీనియర్ నేతల యలగల నూకాలమ్మ యాదవ్ను గుడివాడ నియోజ కవర్గం టీడీపీ పార్టీ పరిశీలకురాలిగా నియామకం జరిపినట్లు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా నూకాలమ్మ మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. పార్టీకోసం కష్టపడి పనిచేసేవారిని సరైన గుర్తింపు తెలుగుదేశం పార్టీ లోనే ఉందన్నారు. టిడిపి పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని పార్టీ గౌరవాన్ని కాపాడుతూ అన్ని వర్గాల వారిని కలుపుకొని పార్టీకి గుడివాడ ప్రజలను, వెనిగండ్ల రాము మరియు పార్టీ నాయకులతో కలసి పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.

# బాల్య సంరక్షణ, విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో "పోషణ భీ - పడాయి భీ"



**గుడివాడ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** గుడివాడ అర్బన్లో మహిళ శిశు సంక్షేమ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. గుడివాడ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఏ. విజయ ఫ్లోరెన్స్ గారు, అంగన్ వాడి కార్యకర్తలకు ఏ.జీ.కే మున్సిపల్ హై స్కూల్ నందు పోషణ్ భీ – పడాయి భీ అనే ట్రైనింగ్ క్లాసెస్లు ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు మూడు రోజులు అంగన్ వాడీ కార్యకర్తలకు సామర్థ్యం పెంపుదల పై తరగతులు నిర్వహించడం జరిగింది. నవచైతన్య, ఆదర్శ షీలా అనే వాటిపై అవగాహన కల్పించి పోషణ అంటే ఆరోగ్యం –పడాయి అంటే విద్య ఆరోగ్యవంతమైన విద్యను అందించడం పై అవగాహన కల్పించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ట్రైనింగ్ సిడిపిఓ ఏ. విజయ ఫ్లోరెన్స్ గారు, సూపర్వైజర్ కె. నాగజ్యోతి, ఏ.జయంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజేంద్ర ప్రసాద్ దే విజయం



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** ఎన్డీఏ కూటమి ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల పాటి రాజేంద్రప్రసాద్ విజయన్ని ఆకాంక్షిస్తూ పెనుగంచిప్రోలు గ్రామంలో ఎమ్మెల్సీ ఓటర్ ని ఓటు అభ్యర్థిస్తున్న తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కర్ల వెంకట నారాయణ, మాజీ జెడ్పిటిసి కాకాని శ్రీనివాసరావు,నలమోలు రాంప్రసాద్, ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఆజాద్ పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థాన కార్మికులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ..



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** శ్రీ తిరపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సూచనల మేరకు స్వచ్ఛత మిషన్ లో భాగముగా దేవాలయ ఆవరణలో డీ ప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కిషోర్ కుమార్, ఈ ఈ రమా,దేవాలయ సిబ్బందితో కలసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరినది...

# పోషన్ భీ -పడాయి భీ శిక్షణా తరగతుల్లో అంగన్వాడీలు



**కృతివెన్ను, ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) :** పోషణ్ భీ పడాయి భీ కార్యక్రమం మూడవ రోజున దివ్యాంగుల గురించి ,వాళ్లలో ఉండే ఇబ్బందుల గురించి ,పుట్టుకతో వచ్చే లోపాల గురించి, చిన్న వయసులోనే ఆ లోపాలను గుర్తించి భవిత సెంటర్స్ నందు చేర్పించి వారిలో కూడా ప్రతిభను మెరుగుపరచవచ్చని సిడిపిఓ సముద్ర వేణి అంగన్వాడి కార్యకర్తలకు తెలియపరిచినారు. పుట్టిన రెండు నెలల నుంచి వారిలోని లోపాలను గమనించవచ్చని పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి లక్ష్మీపురం పీహెచ్సీ హెచ్.పీ ప్రభావతి గర్భవతిగా ఉన్నప్పుడే మంచి ఆహారం తీసుకునేలా కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని తెలియపరిచారు. కృత్తివెన్ను పిహెచ్ సి హెచ్ వి మేరీ, సూపర్వైజర్స్ శ్యామల గౌరి, రాఘవమ్మ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి ఈవోఆర్డీలపై కలెక్టర్ ఆగ్రహం





పెడన,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : తడి పొడి చెత్తలను వేరుచేయటం పై అవగాహన కల్పించుకొని పరిశుభ్రమైన స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ విషయంలో సరైన అవగాహన లేకుండా వ్యవహరిస్తున్న ఈఓఆర్డి పంచాయతీ కార్యదర్శులపై కలెక్టర్ బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గూడూరు మండల కేంద్రంలో సోర్స్- రిసోర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు తడి పొడి హానికరమైన చెత్తలను వేరు చేసే విధానాన్ని పరిశీలించారు. గ్రామంలో తడి పొడి చెత్త వేరు చేయడంపై సరైన అవగాహన లేకపోవడం చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిరుపయోగంగా ఉండడంపై కలెక్టర్ పంచాయతీ సెక్రెటరీ ఈవో ఆర్డీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకే సరైన అవగాహన లేకపోతే ప్రజలకు ఏ విధంగా వివరిస్తారని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపాలిటీల్లో గ్రామ పంచాయతీల్లో ప్రజలు గృహాలలో రోజూ వాడే వస్తులలో పనికిరాని చెత్త తీసివేసినప్పుడు తడి పొడి చెత్తలను వేరు చేసే సంబంధిత డస్ట్ బిన్ లలో వేసి శానిటరీ సిబ్బందికి అందజేయాలని కోరారు. తడి పొడి చెత్తలను వేరు చేయటం వల్ల ప్రాసెసింగ్ సులువుగా ఉంటుందని. తడి చెత్త నుండి ఎరువులు తయారు చేయడం కంపోస్టు వర్మీ కంపోస్టు తయారు చేయడం పొడి చెత్తను రీ సైక్లింగ్ కు పంపించడం జరుగుతుందన్నారు. హాని కరమైన చెత్త అంటే డైపర్స్ శానిటరీ నాప్కిన్స్ మెడిసిన్స్ గాజు తదితరమైనవి హానికరమైనవని హానికరమైన చెత్తను రెడ్ కలర్ డస్ట్బిన్ లో వేయాలని కోరారు. కార్పొరేషన్ లో ఉండే ప్రాసెసింగ్ ప్లాంట్స్ గ్రామాల్లో ఉన్న సోలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ అక్కడ చెత్తను వేరుచేసి ఎరువులు తయారు చేస్తారని పేర్కొన్నారు. ప్రతీ ఇంటిలో సాధ్యమైనంత హోం కంపోస్టు చేయాలనే సూచనలు ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికే ఈ ప్రాసెస్ జరుగుతోందని ప్రజలు మరింత అవగాహన పెంచుకొని ఈ కార్యక్రమం లక్ష్యాన్ని చేరుకుందామన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా హోం కంపోస్టులు, కమ్యూనిటీ కంపోస్టు పిట్స్ కట్టడం శానిటేషన్ లో ఒక భాగంగా ఉంటాయన్నారు. అధికారులతో పాటు ప్రజలు శానిటేషన్ వైపు ఒక అడుగు ముందుకు వేస్తే పరిశుభ్రమైన జిల్లాగా తయారు చేసుకోవచ్చని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..** గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఓపి అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆన్ డ్యూటీ లో వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. రోగుల నుండి వైద్య సేవలపై ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సేవలందించాలని కలెక్టర్ డీకే బాలాజీ కోరారు.

# భారత్ టెక్స్ 2024లో పారిశ్రామిక వేత్తలను ఆకర్షిస్తున్న ఆంధ్రప్రదేశ్ పెవిలియన్

● పెట్టుబడిదారులతో చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి కీలక చర్చలు





న్యూఢిల్లీ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : న్యూఢిల్లీలో నిర్వహించిన భారత్ టెక్స్ 2024 లో ఆంధ్రప్రదేశ్ పెవిలియన్ పెట్టుబడిదారులు, పరిశ్రమ ప్రముఖుల దృష్టిని ఆకర్షించింది. చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి నేతృత్వంలో, ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు ప్రతినిధులు పలు పెట్టుబడిదారులతో కీలక చర్చలు జరిపారు. రాష్ట్రం అందించే పెట్టుబడి అనుకూల వాతావరణం, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అనుకూల విధానాలను హైలైట్ చేశారు. ప్రపంచ పెట్టుబడిదారులకు ఆంధ్రప్రదేశ్ నూతన జౌళి విధానం గురించి రేఖా రాణి పరిచయం చేసారు. రాష్ట్ర టెక్స్టైల్ అపారెల్, గార్మెంట్స్ పాలసీ 2024–29కు పలువురు పెట్టుబడిదారుల నుండి విశేష స్పందన వచ్చింది. రేఖా రాణి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలను మాత్రమే కాకుండా, సమగ్ర మౌలిక సదుపాయాలను కూడా అందిస్తుందని చెప్పారు. మెరుగైన రవాణా వ్యవస్థ, ప్రపంచ స్థాయి పోర్ట్ కనెక్టివిటీ, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం వంటి అంశాలను వివరించారు. టెక్స్టైల్ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

**ప్రత్యక్ష పెట్టుబడులు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు బలమైన ప్రాధాన్యం..** సదస్సు సందర్భంగా పలు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కర్ణాటకకు చెందిన పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్లో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపారు. రాష్ట్ర భౌగోళిక ప్రాధాన్యత, పెట్టుబడి అనుకూల విధానాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కర్నూలు జిల్లా యెమ్మిగనూరులో ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ పార్క్ స్థాపనపై చర్చలు జరిపారు. ఈ పార్క్ ఏర్పాటు వల్ల ప్రాంతీయంగా టెక్స్టైల్ ఉత్పత్తి పెరగడంతో పాటు, ఎగుమతులకు మరింత తోడ్పాటు లభించనుందని అంచనాలు ఉన్నాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ప్రతినిధులతో కూడా రేఖా రాణి సమావేశమై, హస్తకళల కార్మికులకు కొత్త డిజైన్లు, మార్కెట్-ఓరియంటెడ్ ఉత్పత్తుల పరిచయం చేయడం, అంతర్జాతీయ మార్కెట్లలో వారి ఉత్పత్తులకు గిరాకీ పెంచడం గురించి చర్చించారు. అంతర్జాతీయ విస్తరణలో భాగంగా, హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక మండలి ద్వారా రష్యా ప్రతినిధి బృందంతో కూడా ఆంధ్రప్రదేశ్ అధికారులు సమావేశమయ్యారు. హస్తకళల ఉత్పత్తులను రష్యా మార్కెట్కు ఎగుమతి చేసే అవకాశాలను ఈ సమావేశంలో చర్చించారు. ఇది రాష్ట్ర హస్తకళ పరిశ్రమకు ఒక కొత్త దశగా మారనుంది. భారత్ టెక్స్ 2024లో తమ ప్రాబల్యాన్ని ప్రదర్శిస్తూ, ఆంధ్రప్రదేశ్ తనను ప్రపంచ స్థాయి టెక్స్టైల్ హబ్గా అభివృద్ధి చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. రేఖా రాణి పెట్టుబడులను ఆకర్షించడంలో, కొత్త భాగస్వామ్యాలను ప్రోత్సహించడంలో, మరియు పరిశ్రమలో వినూత్న అభివృద్ధికి తోడ్పడడంలో కీలక భూమిక పోషించారు.

# ఆలపాటిని గెలిపించండి



మచిలీపట్నం,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : కూటమి ప్రభుత్వం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ అత్యధిక ఓట్లతో గెలిపించాలని కృష్ణాజిల్లా రైతు సంఘ అధ్యక్షుడు గోపు సత్యనారాయణ అభ్యర్థించారు. మండల పరిధిలోని కానూరు, వన్నూరు కానూరు గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఉన్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్లను శనివారం ఆయన కలిశారు. ఈ సందర్భంగా గోపు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు ఆలపాటి తన వంతు కృషి చేస్తారని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉపాధి కల్పించాలన్న దృఢ సంకల్పంతో అటు ఐటి శాఖ మంత్రి ఇప్పటికే పలు పరిశ్రమలు స్థాపించే దిశగా ప్రణాళిక రూపొందించారు అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటిని గెలిపించుకుంటే నిరుద్యోగ యువతకి ఉపాధి కలుగుతుందని ఆయన వివరించారు. గోపు వెంట కూటమి నాయకులు పీత రాము, బొమ్మిడి ఏడుకొండలు, గోపు వెంకటరమణ, వేమన వెంకన్న, బొమ్మిడి కొండ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ మెజార్టీ సాధిద్దాం

● ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : స్థానిక కాకాని నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం పట్టణ యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, కౌన్సిలర్లు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, మరియు ము ఖ్య నేతలతో ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమావేశమయ్యారు ఈ సమావేశంలో సౌమ్య మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు అనంతరం కూటమి నేతలతో కలసి సౌమ్య పలు విద్యాసంస్థలను సందర్శించి ఓటును అభ్యర్థించారు.ప్రతి ఓటును కీలకంగా భావించాలి. 2024 సాధారణ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం సాధించిన ప్రభంజనాన్ని కొనసాగిస్తూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అఖండ మెజార్టీ సాధించేందుకు కలిసికట్టుగా అందరూ కృషి చేయాలని కోరారు.గత ఎనిమిది నెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సాధించిన విజయాలను తెలియపరుస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేయవలసినదిగా అభ్యర్థించాలని సూచించారు. ప్రతి ఓటును కీలకంగా భావించి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం సాధించేలా ప్రయత్నించాలన్నారు.

# పెడన మండలంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



పెడన,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర మండలంలో పాఠశాలల్లో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో నెలలో ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయాలని ఎంఈఓ-2 వైవి హరినాథ్ తెలిపారు. ఇక పై ప్రతి నెల మూడవ శనివారం అన్ని పాఠశాలల్లో విధిగా స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నెలకో అంశాన్ని ఎంచుకుని స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టాలని స్వచ్ఛత పై విద్యార్థుల్లో తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించి అందరినీ భాగస్వామ్యులు చేయాలని సూచించారు.ఇందులో భాగంగా ఉపాధ్యాయులతో విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ ను చేయించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి ఫోటోలను సమర్థిత యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు స్వచ్ఛ నిబంధన మేరకు తప్పనిసరిగా ప్రతి స్కూల్లో తప్పకుండా అమలు చేయాలని అన్నారు.

# కరపత్రాలు పంపిణీ చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

● లక్ష్మణరావు కు ఓటు వేసి గెలిపించాలి



గన్నవరం,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం గన్నవరం పట్టణంలో ప్రజాసంఘాల నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులను కలుసుకొని కరపత్రాలు ఇచ్చారు. అందరి సమస్యలపై ప్రశ్నించే గొంతుక అయిన లక్ష్మణరావు కు మద్దతు ఇవ్వాలన్నారు. ప్రభుత్వాన్ని సమస్యలపై నిలదీసే వ్యక్తులను గెలిపించుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ఉదయ భాస్కరరావు, సూరగాని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



నందిగామ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ " : సోర్స్ – రిసోర్స్ కార్యక్రమములో భాగముగా శనివారం పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు విధ్యార్ధులకు ఇంట్లో నిరూపయోగముగా ఉన్న వస్తువులతో ఉపయోగపడే వస్తువులు తయారు చేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.సదరు ఎగ్జిబిషన్ సందర్శించిన మునిసిపల్ కమిషనర్ ఈవి రమణబాబు ఉత్తమ ప్రతిభ కనపరచిన 13 మంది విధ్యార్ధులకు బహుమతి ప్రధానం చేశారు. స్కూల్ నందు విధ్యార్ధులచే , స్కూల్ సిబ్బందిచే ప్రతి రోజు వారి పరిసరాల పరిశుభ్రత కొరకు కొంత సమయము కేటాయిస్తానని తద్వారా పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని , ఈ రోజు నుండి వారి తోటి వారికి కూడా స్వచ్ఛత పై అవగాహన కల్పిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దుటకు వారి వంతు కృషి చేస్తానని ప్రమాణము చేయించారు. పట్టణ పరిధిలోని నారాయణ ఆంగ్లో వేదిక్ స్కూల్ నందు విధ్యార్ధులకు ముగ్గులు పోటీలు నిర్వహించుట జరిగినది.సదరు ముగ్గుల పోటీలను కమీషనర్ తిలకించి ప్రతిభ కనపరచిన 12 మంది విధ్యార్ధులకు బహుమతి ప్రధానం చేశారు. స్కూల్ నందు విధ్యార్ధులచే , స్కూల్ సిబ్బందిచే ప్రతి రోజు వారి పరిసరాల పరిశుభ్రత కొరకు కొంత సమయము కేటాయిస్తానని తద్వారా పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని ఈ రోజు నుండి వారి తోటి వారికి కూడా స్వచ్ఛత పై అవగాహన కల్పిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దుటకు వారి వంతు కృషి చేస్తానని ప్రమాణము చేయించారు. మరియు పట్టణములోని అన్ని వార్డులయందు తడి చెత్త ,పొడి చెత్త ను వేరు వేరుగా సేకరించుటకు ప్రజలకు అవగాహనా కల్పించవలసినదిగా వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రేటరీస్ మరియు రిసోర్స్ పర్సన్స్ వారలకు సూచనలు జారీ చేశారు. అనంతరం హై స్కూల్ అధ్యాపక బృందం కమీషనర్ ఇ.వి. రమణ బాబును శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి. గురునాధం,శానిటరీ ఇన్స్పెక్టర్ కె. నిర్మల,శానిటరీ మేస్త్రి మరియు సచివాలయ వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రేటరీస్ వారలు పాల్గొనినారని తెలిపారు

# పరిశుభ్రతపై అధికారులు శ్రద్ధ చూపాలి - డీఆర్ఓ వెంకట్రావు



కాకినాడ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా అధికారులు పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు అన్నారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ లో డీఆర్వో వెంకటరావు కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కలెక్టర్ కార్యాలయంలో వివిధ విభాగాలు, పౌరసరఫరాలు, వికాస కార్యాలయాల్లో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం కింద శుభ్రం చేశారు. కార్యాలయాల్లో పెరుగుపోయిన చెత్తను తొలగించారు. కంప్యూటర్లు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డీఆర్వో సిబ్బంది అందరూ చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు ప్రకృతి వనరులను భవిష్యత్ తరాలకు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా అంతటా స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడో శనివారం చేపట్టుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కింద ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, రహదారులు, ప్రధాన కూడళ్ళు, మురికి కాలువలు, తాగునీరు వందల దగ్గర పెరిగిపోయిన చెత్త, ఇతర పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేస్తామన్నారు. ప్రధానంగా ప్రభుత్వ అధికారులు నిత్యం కార్యకలాపాలు నిర్వహించే తమ కార్యాలయాలు, ఆవరణంలోని ఖాళీ ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. దీని ద్వారా కార్యాలయాల్లోకి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని వెంకట రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస పీడీ కె లచ్చారావు, కలెక్టరేట్ ఏవో రామ్మోహన్ రావు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, పౌరసరఫరాలు, వికాస సిబ్బంది పాల్గొన్నారు.

# నడకుదురు గ్రామంలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్"




కాకినాడ రూరల్/కరప,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : కాకినాడ గ్రామీణ నియోజకవర్గం కరప మండలం నడకుదురు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామంలో ఉన్న వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామ కార్యదర్శి కె. వారిజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామ ప్రజలతో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి అనంతరం ర్యాలీ నిర్వహించి పాఠశాల పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్త ,మొక్కలను, కాల్వల పూడిక తీత పనులను, గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్ లు క్లీనింగ్ చేసి,తడి చెత్త,పొడి చెత్త వేరు చేసి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి, ఎస్ డబ్ల్యు పి సి షెడ్ పరిశుభ్రపరచి మొక్కలు నాటారు. అనంతరం డిఎల్పీఓ అన్నామణి, పంచాయతీ విస్తరణ అధికారి,సలాది శ్రీనివాస రావు మాట్లాడుతూ ఈ స్వచ్ ఆంధ్ర స్వచ్ దీవాస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించి గ్రామలలో ఉన్న పారిశుధ్యంపై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని భావితరాలకు పరిశుభ్రమైన, స్వచ్ఛమైన,వాతావరణ వనరులను అందించాలని, తద్వారా ఆరోగ్యకరమైన పచ్చని, వాతావరణంతో పల్లెలు కళకళలాడాలి, గ్రామంలో పారిశుద్ధ్యం బాగున్నప్పుడే గ్రామంలో అందరూ ఆరోగ్య వంతంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత కుమారి, డి ఎల్ పి ఓ అన్నా మణి, ఈవో పీఆర్డీ శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కే. వారిజా, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మురళీ బాబు,మండల హెల్త్ సూపర్వైజర్ వనుం శ్రీనివాసరావు అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి,అంగన్వాడీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





గన్నవరం,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, విజయవాడ ఆధ్వర్యంలో గన్నవరం లోని శ్రీ మల్లికార్జున పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఈ రోజు జరిగినది. ఈ శిబిరంలో గుండె జబ్బులు, మెదడు మరియు నరాల వ్యాధులు, షుగర్, థైరాయిడ్, జీర్ణకోశ వ్యాధులు, కీళ్ల వాతం, ఎముకలు, కీళ్ల సమస్యలు, ఊపిరితిత్తుల వ్యాధులు, జనరల్ మెడిసిన్ మరియు స్త్రీ ల ఆరోగ్య సమస్యలు మొదలైన వివిధ వ్యాధులకు సంబంధించి సీనియర్ సూపర్ స్పెషాలిటీ మరియు స్పెషాలిటీ వైద్య నిపుణులు వైద్య సేవలందించారు. ఈ శిబిరము నందు 900 మందికి అవసర మైన వైద్య పరీక్షలు మరియు మందులు ఉచితంగా అందించినారు, గన్నవరం శాసన సభ సభ్యులు యార్లగడ్డ చిన్ని మాధవి,(ఇండియన్ రెడ్ కాస్ సొసైటీ, గన్నవరం శాఖ చైర్ పర్సన్), టి.ఎస్.ఆర్.కే ప్రసాద్, గన్నవరం రోటరీ క్లబ్ పెసిడెంట్ , డా . పి వసుందర దేవి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ ఉచిత శిబిరం నందు బిపి, షుగర్, ఇసీజీ, 2డి ఎకో స్క్రినింగ్, పి ఫ్ టి, కంటి పరీక్ష, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. శ్రీ మల్లికార్జున పబ్లిక్ సంస్థల డైరెక్టర్ నక్కిన చిన వెంకట రాయుడు , దాసరి మాధవీ లత, నక్కిన మహేష్, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. గిరిబాబు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

● బాపులపాడు మండలంలో కూటమి అభ్యర్థి ఆలపాటి గెలుపుకై విస్తృతంగా ప్రచారం





హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి. ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్కు మద్దతుగా బాపులపాడు మండలంలో టి.డి.పి. నాయకులు ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఈరోజు సాయంత్రం వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీరవల్లి, రంగన్నగూడెం, కోడూరుపాడు, బండారుగూడెం, ఎ.సీతారాంపురం గ్రామాలకు సంబంధించిన ఉపాధ్యాయులను వారికి జరిగిన క్లస్టర్ మీటింగ్ అనంతరం గన్నవరం నియోజక వర్గ పోల్ మేనేజ్ మెంట్ కోఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, ఎం.ఎల్.సి. ఎన్నికల క్లస్టర్ ఇన్చార్జి మండాడి రవీంద్ర, కోడూరుపాడు మాజీ సర్పంచ్ ఆర్నేపల్లి సూరిబాబు తదితరులు ఆలపాటికి మద్దతుగా కరపత్రాలను అందజేసి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క సమస్య పరిష్కారం అవుతుందని, గ్రాడ్యుయేట్ సమస్యలను, ఉపాధ్యాయుల సమస్యలను, యువత ఆశలను ఒక విద్యావేత్తగా శాసనమండలిలో కూటమి అభ్యర్థి ఆలపాటి వినిపిస్తారని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వై.సి.పి. చీకటి పాలనను తరిమికొట్టి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించిన విధంగానే ఎం.ఎల్.సి. ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థికి పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. ఆలపాటికి ఓటు వేయటం ద్వారా శాసన మండలిలో ఒక విద్యావేత్తను గెలిపించి వన్నె తేవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టి.డి.పి. నాయకులు భీమవరపు పాండురంగారావు, లంకా అజయకుమార్, ఈలప్రోలు నళినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ సి అభ్యర్థి ఆలపాటి గెలుపుకు కూటమి నేతల విస్తృత ప్రచారం



అవనిగడ్డ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్ సి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం స్థానిక కూటమి నేతలు విస్తృత ప్రచారం చేస్తూ ఓట్లు అభ్యర్థి స్తున్నారు. మండలి వెంకట్రామ్, అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు,డిసి చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ తదితరులు ఓట్లు అభ్యర్థించిన వారిలో ఉన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

కాకినాడ,ఫిబ్రవరి 15 (వార్తాప్రభ) : స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ఆధ్వర్యంలో జరిగినది.జిల్లా పోలీసు కార్యాలయం వెనుక ఉన్న ఆవరణను శుభ్రపరచి మొక్కలు నాటినారు.కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు స్టేషన్లు, కార్యాలయాలుశుభ్రపరచి, మొక్కలు నాటినారు.కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పరిపాలన ఏంజెవి భాస్కరరావు,అదనపు ఎస్పీ ఏ.ఆర్ శ్రీనివాస రావు,కాకినాడ ఎస్డీపివో, ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్,ట్రైనీ ఏఎస్పీ సుస్మిత, డిఎస్పీ ఏఆర్ శ్రీహరి, 2 టౌన్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు, రిజర్వుఇన్స్పెక్టర్స్ వెంకటేశ్వరరావు, నరసింహమూర్తి,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేశ్ పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188